RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA
కావలెను
ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పనిచేయుటకు
జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్స్, రిపోర్టర్స్ కావలెను
సంప్రదించవలసిన నెం:
9696571571
GK Media Broadcasting Network

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 10, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 28 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-

## చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలా?

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. అమెరికా-ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరింది.

ఒకవైపు యుద్ధనౌకలను మొహరిస్తూ టెహ్రాన్‌పై ఒత్తిడి పెంచుతున్న అగ్రరాజ్యం..మరోవైపు దౌత్యపరమైన హెచ్చరికలతో ఇరాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. అమెరికా-ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఒకవైపు యుద్ధనౌకలను మొహరిస్తూ టెహ్రాన్‌పై మిగతా 2లో

## భారత కేంద్ర బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఇరాన్

భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి.



భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి. కేంద్ర బడ్జెట్ 2026-27లో ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపును సున్నాకు తగ్గించడంపై మిగతా 2లో

### వాళ్లు 420 కాబట్టే
## 320 నెయ్యి కొన్నారు

రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ సందర్భంగా సభలో గందరగోళం
చర్చ అనంతరం మరో ప్రశ్నపై మాట్లాడేందుకు సిద్ధమైన సోము వీర్రాజు
వీర్రాజుపై దాడికి యత్నించిన వైసీపీ సభ్యులు
ఏపీ శాసన మండలిలో టెన్షన్ వాతావరణం నెలకొంది. బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుపైకి వైసీపీ సభ్యులు ఇజ్రాయెల్, విక్రాంత్, రమేశ్ యాదవ్ దూసుకెళ్లారు.
రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం పూర్తయిన తర్వాత చర్చకు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు.



ఏపీ శాసన మండలిలో టెన్షన్ వాతావరణం నెలకొంది. బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుపైకి వైసీపీ సభ్యులు ఇజ్రాయెల్, విక్రాంత్, రమేశ్ యాదవ్ దూసుకెళ్లారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మంత్రి నిమ్మల రామానాయుడు మిగతా 2లో

గంగ-కావేరి నదుల అనుసంధానం తన చిరకాల కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు.

తన హయాంలో రెండోసారి పుష్కరాలు జరగబోతున్నాయని అన్నారు.

అందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

నదుల అనుసంధానం కోసం తాము ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.

వంశధార నుంచి పెన్నా వరకు అనుసంధానం జరగాలని, అప్పుడే ఏపీలో నీటి సమస్య అన్నది లేకుండా పోతుందని అన్నారు.

నదులను అనుసంధానం చేసిన తెలుగు తల్లికి జలహారతి ఇస్తామని పేర్కొన్నారు.

ఇప్పటివరకు ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

రాయలసీమ రాళ్లసీమగా మారకుండా దిశానిర్దేశం చేసిన వ్యక్తి ఒక్క ఎన్టీఆరేనని అన్నారు.

గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు.

రాయలసీమకు నీళ్లు ఇచ్చిన తర్వాతే చెన్నైకి నీళ్లు తరలించారని పేర్కొన్నారు.

### పోలవరం-నల్లమల సాగర్‌కు తెలంగాణోళ్లు
## అభ్యంతరం చెప్పొద్దు

**వెలిగొండకు 14 వారాల డెడ్‌లైన్..**

**ఈ అవకాశం మళ్లీ రాదు..**

**అప్పుడు హామీ ఇచ్చా.. ఇప్పుడు పూర్తి చేస్తా**

**పోలవరం-నల్లమల సాగర్‌తో ఎవరికీ నష్టం లేదు..**

**అప్పుడే ఏపీలో నీటి సమస్య అన్నది లేకుండా పోతుంది**



మళ్లీ ఇలాంటి అద్భుతమైన అవకాశం రాదని అన్నారు. 66 ప్రాజెక్టులు ఈ రోజుకీ నీటితో కళకళలాడుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

గంగ-కావేరి నదుల అనుసంధానం తన చిరకాల కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు.అసెంబ్లీలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తన హయాంలో రెండోసారి పుష్కరాలు మిగతా 2లో

### కల్తీ పాల బాధితులను పరామర్శించిన మంత్రి దుర్గేష్



- ప్రత్యేక ఔషధం..
- కఠిన చర్యలకు ఆదేశం..
- రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనపై ఏపీ ప్రభుత్వం వేగంగా స్పందించింది.
- బాధితులను కాపాడేందుకు 'ఫోబి ఫిజల్' అనే ప్రత్యేక ఔషధాన్ని అత్యవసరంగా తెప్పించింది.

రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనపై ఏపీ ప్రభుత్వం వేగంగా స్పందించింది. బాధితులను కాపాడేందుకు 'ఫోబి ఫిజల్' అనే ప్రత్యేక ఔషధాన్ని అత్యవసరంగా తెప్పించింది. మిగతా 2లో

### లడ్డూ కల్తీపై చర్చ జరగాలంటే
## ఎందుకు పారిపోయారు?

**నిజాలు బయటపడతాయనే పారిపోయారా?**

తెలంగాణ సీఎంతో చంద్రబాబు లాలూచీ పడ్డారు

తిరుమల లడ్డూ అంశంపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

లడ్డూపై చర్చ చేపట్టాక ప్రభుత్వం స్టేట్ మెంట్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.

నెయ్యిలో జంతుకొవ్వు కలిసిందని అబద్ధాలు చెప్పారని, దేవ దేవుడు మిమ్మల్ని క్షమించరని మండిపడ్డారు.



తిరుమల లడ్డూ అంశంపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శాసనమండలి ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ.. లడ్డూపై చర్చ చేపట్టాక ప్రభుత్వం స్టేట్ మెంట్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.నెయ్యిలో జంతుకొవ్వు కలిసిందని అబద్ధాలు చెప్పారని, మిగతా 2లో

### రాయలసీమకు ఎవరు
## ద్రోహం చేశారో అందరికీ తెలుసు

**జగన్ చేతకానితనం వల్లే సీమ లిఫ్ట్ ఆగింది: టీడీపీ మంత్రుల ధ్వజం**

రాయలసీమ ఎత్తిపోతల పథకంపై శాసనమండలిలో తీవ్ర వాగ్వాదం

వైసీపీ హయాంలోనే పనులు ఆగిపోయాయని మంత్రులు నిమ్మల, పయ్యావుల వెల్లడి

సీమకు ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదని, ఆయనో రాయలసీమ ద్రోహి అని విమర్శ

తమ ప్రభుత్వ హయాంలో సీమ ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించామన్న మంత్రులు

ఎన్జీటీ ఆదేశాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని తీవ్ర ఆరోపణలు



రాయలసీమకు ఎవరు ద్రోహం చేశారో అందరికీ తెలుసన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. గురువారం శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం మిగతా 2లో

### వయనాడ్‌లో 100 ఇళ్లు... శంకుస్థాపన వేళ సరదా అంశం పంచుకున్న రాహుల్ గాంధీ



- వయనాడ్ కొండచరియల బాధితులకు 100 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- భూమిపూజ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్, వయనాడ్ ఎంపీ ప్రియాంక
- వయనాడ్ ప్రజల కుటుంబంలో ఒకరినయ్యానని చెప్పిన ప్రియాంక గాంధీ

కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన కారణంగా మిగతా 2లో

### తమ్ముడూ.. నువ్వు లేవని, ఇక రావని అంటే నమ్మడం కష్టంగా ఉంది



- గుండెపోటుతో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం మృతి
- మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి
- విజయవాడలో పార్టీ కార్యక్రమాలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్న వైనం మిగతా 2లో

స్కిల్ డెవలప్‌మెంట్ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత కొండూరు అజయ్ రెడ్డి (రైల్వే కోడూరు) కుమారుడి వివాహ వేడుకకు వైఎస్ జగన్ హాజరయ్యారు.

ఈ క్రమంలో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు సిద్దు సుష్మా, ప్రతుల్య రెడ్డిలను వైఎస్ జగన్ ఆశీర్వదించారు.

ఇక, అంతకుముందు.. వైఎస్ జగన్ నెల్లూరుకు చేరుకున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హెలీప్యాడ్ వద్దకు చేరుకున్నారు.

తమ అభిమాన నాయకుడు వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం పలికారు.

దీంతో, భారీ జనసందోహానికి అభివాదం చేస్తూ వైఎస్ జగన్ ముందుకు సాగారు.

పులివెందుల వేంపల్లె మండలం నందిపల్లిలోని నందీశ్వర ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ పాల్గొన్నారు.

### వివాహ వేడుకలో వైఎస్ జగన్..
## కొత్త జంటకు ఆశీర్వాదం

**వారిద్దరికీ వివాహ శుభాకాంక్షలు తెలిపారు.**

**వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో ఉన్నారు.**

**'ఎవరూ అధైర్య పడొద్దు.. మంచి రోజులు వస్తాయి..**

**సమస్యలు శాశ్వతం కాదు.. వచ్చేది మన ప్రభుత్వమే..**

సమస్యలు శాశ్వతం కాదు.. వచ్చేది మన ప్రభుత్వమే.. అప్పుడు అందరికీ మంచి జరుగుతుంద్ది అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు.



వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత కొండూరు అజయ్ రెడ్డి (రైల్వే కోడూరు) కుమారుడి వివాహ వేడుకకు వైఎస్ జగన్ హాజరయ్యారు. ఈ క్రమంలో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మిగతా 2లో

### ఏపీ బీజేపీ రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ, 9 మోర్చాలకు రాష్ట్ర ఇంచార్జీల నియామకం



- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకాలు జరిగాయి.
- పార్టీ రాష్ట్ర నిర్మాణ కమిటీ సభ్యులను, బిజెపి అనుబంధ విభాగాలకు (మోర్చాలకు) ఇంచార్జీలను బిజెపి ఎపి చీఫ్ పివిఎన్ మాధవ్ నియామకాలు జరిపారు.
- బిజెపి రాష్ట్ర కార్యాలయం నుంచి మీడియా కు విడుదల చేశారు మిగతా 2లో

# చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలా?

ఒత్తిడి పెంచుతున్న అగ్రరాజ్యం..మరోవైపు దౌత్యపరమైన హెచ్చరికలతో ఇరాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. తాజాగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మా సైనిక చర్యలను సీరియస్‌గా తీసుకోండంటూ ఇరాన్‌కు సూచించగా.. ఈ హెచ్చరిక అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది.ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జేడీ వాన్స్ ఇరాన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ‹చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలు ఉండటం ప్రపంచానికే ప్రమాదం› అంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా చర్చలకు పిలుపును ఇవ్వడాన్ని తమ బలహీనతగా భావించవద్దని, సైనిక చర్యకు సంబంధించి తాము చేసే హెచ్చరికలను ఇరాన్ చాలా సీరియస్‌గా తీసుకోవాలని హెచ్చరించారు. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారని.. కానీ ఆయన వద్ద సైనిక పరమైన మరిన్ని ఎంపికలు సిద్ధంగా ఉన్నాయని వాన్స్ గుర్తు చేశారు. ఆ ఎంపికలను ప్రయోగించడానికి ట్రంప్ సుముఖంగా లేరని.. అయితే పరిస్థితి చేయి దాటితే ఏ చర్యకైనా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

జెనీవాలో మూడో రౌండ్ చర్చలు..

ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ.. దౌత్య మార్గాలను మూసివేయకూడదని ఇరు పక్షాలు నిర్ణయించుకున్నాయి. అణు ఒప్పందానికి సంబంధించి ఇప్పటికే రెండు రౌండ్ల చర్చలు పూర్తి కాగా.. గురువారం జెనీవాలో మూడో రౌండ్ చర్చలు ప్రారంభం కానున్నాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి తన అధికారుల బృందంతో ఇప్పటికే జెనీవా చేరుకున్నారు. ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నేతృత్వంలోని అమెరికా ప్రతినిధుల బృందంతో ఇరాన్ చర్చలు జరపనుంది.

ఒప్పందం కుదిరేనా?

టెహ్రాన్‌తో ఒక మంచి ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఇంకా ఉందని జేడీ వాన్స్ అభిప్రాయపడ్డారు. అయితే ఇరాన్ తన అణ్వాయుధ ఆకాంక్షలను పక్కన పెట్టి, అమెరికా షరతులకు అంగీకరిస్తేనే ఇది సాధ్యం అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. యుద్ధనౌకల నీడలో జరగబోయే ఈ చర్చలు పశ్చిమాసియా భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ఒకవేళ చర్చలు విఫలం అయితే.. పశ్చిమాసియాలో మరో భారీ యుద్ధం తప్పదనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

# భారత కేంద్ర బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఇరాన్

ఇరాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.హిందూ మహాసముద్రాన్ని మధ్య ఆసియాతో అనుసంధానించే ఈ ః బంగారు ముఖద్వారంః విషయంలో భారత్ తీసుకున్న నిర్ణయం నిరాశపరిచిందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వ్యాఖ్యానించారు.గత బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు కోసం మొదట రూ.100 కోట్లు కేటాయించి, ఆ తర్వాత సవరించిన అంచనాల్లో దాన్ని రూ.400 కోట్లకు పెంచిన కేంద్రం, ఈసారి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దౌత్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. అయితే, ఈ ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. తాము నిధులు నిలిపివేయలేదని, 10 ఏళ్ల ఒప్పందంలో భాగంగా చెల్లించాల్సిన 120 మిలియన్ డాలర్ల మొత్తాన్ని ఇప్పటికే పూర్తిగా చెల్లించేశామని స్పష్టం చేసింది. అందువల్ల ప్రస్తుతానికి కొత్తగా నిధులు కేటాయించాల్సిన అవసరం లేదని వివరించింది.

# కల్తీ పాల బాధితులను పరామర్శించిన మంత్రి దుర్గేష్

ఈ ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురై కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి కందుల దుర్గేష్ నేడు పరామర్శించారు. బాధితుల కుటుంబసభ్యులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలను స్వయంగా పర్యవేక్షించారు.పరామర్శ అనంతరం మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో 8మంది బాధితులు చికిత్స పొందుతున్నారని, వీరిలో నలుగురు బాధితులు ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉన్నారని తెలిపారు. వారి పరిస్థితి విషమంగా ఉందని మంత్రి వెల్లడించారు.బాధితులను కాపాడేందుకు 'ఫోబి ఫిజల్' అనే అత్యవసర మెడిసిన్‌ను ప్రభుత్వం ప్రత్యేకంగా తెప్పించిందని మంత్రి చెప్పారు. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజు ఆధ్వర్యంలో ఈ ఇంజక్షన్లను బాధితులకు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చికిత్స సత్ఫలితాలను ఇస్తోందని, ఇప్పటికే కొంతమందిలో యూరిన్ అవుట్‌పుట్ ప్రారంభమవ్వడం సానుకూల పరిణామమని మంత్రి చెప్పారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఆహార కల్తీ రాయుళ్లకు మంత్రి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఆహార పదార్థాలను కల్తీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. బాధ్యులపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం' అని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వం బాధితులందరికీ అండగా ఉంటుందని, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# వయనాడ్‌లో 100 ఇళ్లు... శంకుస్థాపన వేళ సరదా అంశం పంచుకున్న రాహుల్ గాంధీ

సర్వం కోల్పోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కలిసి బాధితుల కోసం నిర్మించనున్న 100 ఇళ్ల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. చురల్మల-ముండక్కాయ్ విపత్తు బాధితులకు ఈ ఇళ్లను నిర్మించనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఈ విపత్తు వయనాడ్ ప్రజల ధైర్యాన్ని, మానవత్వాన్ని ప్రపంచానికి చూపిందన్నారు. "మీరు చాలా కోల్పోయారు, కానీ మీ ధైర్యాన్ని, మానవత్వాన్ని కోల్పోలేదు" అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన తన సోదరి ప్రియాంకతో ప్రయాణంలో జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నారు. "నేను మా సోదరితో సరదాగా ఏదో అన్నాను. అప్పటి నుంచి ఆమె నాతో మాట్లాడటం లేదు. ఇక్కడికి ఫ్లైట్‌లో వచ్చేంత వరకు ముభావంగానే ఉంది. కానీ వయనాడ్‌లో అడుగుపెట్టగానే ఆమె మారిపోయింది. మాకు వయనాడ్ అంటే అదే!" అని చెప్పడంతో సభలో నవ్వులు పూశాయి. ఈ ప్రాంతంతో తమకు రాజకీయాలకు అతీతమైన బంధం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ... జూలై 30న విపత్తు జరిగిన వెంటనే తాను ఈ ప్రాంతానికి వచ్చినప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. "ఆ రోజు నేను చూసిన దృశ్యాలు నా జీవితంలో మర్చిపోలేను" అని అన్నారు. ఇళ్లు, జీవనోపాధి, వ్యాపారాలు కోల్పోయిన కుటుంబాల పరిస్థితి తనను కలచివేసిందని చెప్పారు. అప్పటికి, ఇప్పటికి తాను మీ కుటుంబంలో ఒకరిగా మారిపోయానని భావోద్వేగంగా అన్నారు.ఈ సమస్యను పార్లమెంటులో ప్రస్తావించామని, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరామని ప్రియాంక తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి నిలిచారని ప్రశంసించారు. ఈ ప్రాజెక్టు కింద ప్రతి కుటుంబానికి 8 సెంట్ల స్థలంలో 1,100 చదరపు అడుగుల ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు.

# ఏపీ బీజేపీ రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ, 9 మోర్చాలకు రాష్ట్ర ఇంచార్జీల నియామకం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకాలు జరిగాయి. పార్టీ రాష్ట్ర నిర్మాణ కమిటీ సభ్యులను, బిజెపి అనుబంధ విభాగాలకు (మోర్చాలకు) ఇంచార్జీలను బిజెపి ఎపి చీఫ్ పివిఎన్ మాధవ్ నియామకాలు జరిపారు.

రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యులు:

రాష్ట్ర నిర్మాణ కమిటీలో కింది ఐదుగురు సభ్యులకు చోటు కల్పించారు:

శ్రీ రమేష్ విట్టా (కర్నూలు జిల్లా)

శ్రీ చిన్న సత్యనారాయణ గట్టి (కాకినాడ జిల్లా)

శ్రీరామకృష్ణారెడ్డి అంబటి (అనంతపురం జిల్లా)

శ్రీ శ్రీరామ్ బబ్బూరి (ఎన్టీఆర్ విజయవాడ జిల్లా)

శ్రీ సురేష్ బోచా (విశాఖపట్నం జిల్లా)

రాష్ట్ర మోర్చాల ఇంచార్జీలు:

పార్టీకి అనుబంధంగా ఉండే వివిధ మోర్చాల సమన్వయ బాధ్యతలను కింది వారికి అప్పగించారు:

యువమోర్చా: డాక్టర్ కె. అశోక్ రాజు

మహిళా మోర్చా: శ్రీ సురేందర్ రెడ్డి పుట్టేటి

ఓబీసీ మోర్చా: శ్రీ కాపు రామచంద్రారెడ్డి

ఎస్సీ మోర్చా: శ్రీమతి బొల్లిన నిర్మలా కిషోర్

ఎస్టీ మోర్చా: శ్రీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి

కిసాన్ మోర్చా: శ్రీ కోలా ఆనంద్

మైనారిటీ మోర్చా: శ్రీ వేణుగోపాలం పై డిఈ నియామకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను మరియు వివిధ సామాజిక వర్గాలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఈ సందర్భంగా వారి కి సూచించారు.బిజెపి రాష్ట్ర కార్యాలయం నుంచి మీడియా కు విడుదల చేశారు

# తమ్ముడూ.. నువ్వు లేవని, ఇక రావని అంటే నమ్మడం కష్టంగా ఉంది

తెలుగుదేశం పార్టీలో విషాదం చోటుచేసుకుంది. ఆ పార్టీ యువజన విభాగమైన తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. యువ నాయకుడి అకాల మరణం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాగభూషణంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ లోకేశ్ భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో ఒక సంతాప సందేశాన్ని పోస్ట్ చేశారు. ‹తమ్ముడూ.. నువ్వు లేవని, ఇక రావని అంటే నమ్మడం కష్టంగా ఉంది. భూషణం అని పిలిస్తే.. ఈ అన్న ముందు వాలిపోయేవాడివి› అంటూ లోకేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలో టీఎన్ఎస్ఎఫ్ కార్యక్రమాలను నాగభూషణం తన భుజాలపై వేసుకొని సమర్థంగా నిర్వహించారని, తెలుగు యువతకు ఆయన ఒక బలమని కొనియాడారు.ఇంతలోనే అనారోగ్యం నిన్ను కాటేసింది› అంటూ విచారం వ్యక్తం చేశారు. నాగభూషణం ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. నాగభూషణం మృతి పట్ల పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# పోలవరం-నల్లమల సాగర్‌కు తెలంగాణోళ్లు అభ్యంతరం చెప్పొద్దు

జరగబోతున్నాయని అన్నారు. అందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నదుల అనుసంధానం కోసం తాము ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. వంశధార నుంచి పెన్నా వరకు అనుసంధానం జరగాలని, అప్పుడే ఏపీలో నీటి సమస్య అన్నది లేకుండా పోతుందని అన్నారు. నదులను అనుసంధానం చేసిన తెలుగు తల్లికి జలహారతి ఇస్తామని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రాయలసీమ రాళ్లసీమగా మారకుండా దిశానిర్దేశం చేసిన వ్యక్తి ఒక్క ఎన్టీఆరేనని అన్నారు. గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు. రాయలసీమకు నీళ్లు ఇచ్చిన తర్వాతే చెన్నైకి నీళ్లు తరలించారని పేర్కొన్నారు. ఏపీలోని ప్రాజెక్టులన్నీ నాడు ఎన్డీయే, ఎన్టీఆర్ హయాంలోనే పూర్తయ్యాయని సీఎం చంద్రబాబు అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాజెక్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని సీఎం చంద్రబాబు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశానని.. తానే పూర్తి చేయబోతున్నానని స్పష్టం చేశారు. జూలైలో వెలిగొండ ఫేజ్-1 నుంచి నీళ్లు రాబోతున్నాయని తెలిపారు. రూ. 2,500 కోట్ల పనులు పెండింగ్‌లో పెట్టి, ః జాతికి అంకితంః అంటూ గత పాలకులు హడావుడి చేశారని సెటైర్లు వేశారు. పట్టిసీమతో నీళు తెచ్చి కృష్ణా డెల్టాకు అందించామన్నారు. అదేవిధంగా శ్రీశైలం నుంచి రాయలసీమకు నీళ్లు ఇచ్చామన్నారు. వెలిగొండకు 14 వారాల డెడ్‌లైన్ పెట్టామని, ఆ ప్రాజెక్టుపై ప్రతి వారం రిపోర్టు పరిశీలిస్తానని సీఎం తెలిపారు. ఉత్తరాంధ్రలో 11 ప్రాజెక్టులను ఈ టర్మ్‌లో పూర్తి చేస్తానని చెప్పారు.పోలవరం ప్రాజెక్టును పుష్కరాల కంటే ముందే ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టును ఎమ్మెల్యేలంతా పరిశీలించాలని సూచించారు. మళ్లీ ఇలాంటి అద్భుతమైన అవకాశం రాదని అన్నారు. 66 ప్రాజెక్టులు ఈ రోజుకీ నీటితో కళకళలాడుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తయిందని పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దొంగ మాటలు చెబుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ప్రకాశం జిల్లా మార్కాపురం జిల్లా గంటావానిపల్లె లోవెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వెలిగొండ పనులు పూర్తి చేయకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని విమర్శించారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని, మాటలతో తమ తగ్గరకు రాలేదన్నారు. మార్కాపురాన్ని జిల్లా చేస్తానని మాట ఇచ్చానని, ఇప్పుడు చేసి చూపించామని చంద్రబాబు వ్యాఖ్యానించారు.మార్కాపురంతో పాటు మదనపల్లి, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశానని చంద్రబాబు తెలిపారు. 1996 మార్చి 5న మార్కాపురానికి వచ్చానని, ఎటు చూసిన ఫ్లోరైడ్ నీళ్లు ఉన్నాయని, అప్పుడు తమకు శ్రీశైలం నీళ్లు కావాలని అడిగారని, కృష్ణా నీటిని తీసుకొస్తానని ఆ సమయంలో హామీ ఇచ్చానని చంద్రబాబు గుర్తు చేశారు. వెలిగొండకు శంకుస్థాపన చేశానని, పూర్తి చేసే అవకాశం కూడా ఇప్పుడు తనకే వచ్చిందని చెప్పారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. 2014-19 మధ్య పనులు పరుగులు పెట్టించాయని వ్యాఖ్యానించారు. వెలిగొండను పూర్తి చేయడం వల్ల 4 లక్షల ఎకరాలను రైతులు సాగు చేస్తారని చంద్రబాబు స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదని సీఎం చంద్రబాబు అన్నారు. సముద్రంలోకి వృధాగా వెళ్లే నీటినే తాము ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును గోదావరిపైనే కట్టారని, తాను ఏనాడూ అభ్యంతరం చెప్పలేదన్నారు. నల్లమల సాగర్‌తో తెలుగు రాష్ట్రాలకు లాభం తప్ప నష్టం లేనేలేదని అన్నారు. తాము కాళేశ్వరానికి అభ్యంతరం చెప్పలేదని.. తెలంగాణ వాళ్లు కూడా నల్లమల సాగర్‌కు అభ్యంతరం చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని.. నీళ్లు ఉంటే అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయని అన్నారు. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని నదుల అనుసంధానంపై ముందుకెళ్తామని సీఎం చంద్రబాబు అన్నారు. కమిషన్ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావిధానంపైన ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ పేరుతో ఉన్న నివేదికను సీఎంకు అందజేశారు. కాగా, జాతీయ విద్యా విధానం తరహాలోనే తెలంగాణలోనూ త్వరలోనే ప్రత్యేక విద్యా విధానం తీసుకురాబోతున్నామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. విద్యా విధానం కోసం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించామని, త్వరలోనే ఆ పాలసీని అమలులోకి తీసుకొస్తామని చెప్పారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో సెప్టెంబరు 2024లో ప్రత్యేక తెలంగాణ విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆకునూరి మురళి చైర్మన్‌గా ఏర్పాటైన ఈ కమిషన్ పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు నాణ్యత మెరుగుదల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల అభివృద్ధి వంటి అంశాలపై నివేదికలు సమర్పిస్తూ విద్యా సంస్కరణలకు కృషి చేస్తోంది.

# వివాహ వేడుకలో వైఎస్ జగన్.. కొత్త జంటకు ఆశీర్వాదం

జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు సిద్దు సుష్మా, ప్రతుల్య రెడ్డిలను వైఎస్ జగన్ ఆశీర్వదించారు. వారిద్దరికీ వివాహ శుభాకాంక్షలు తెలిపారు.ఇక, అంతకుముందు.. వైఎస్ జగన్ నెల్లూరుకు చేరుకున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హెలీప్యాడ్ వద్దకు చేరుకున్నారు. తమ అభిమాన నాయకుడు వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం పలికారు. దీంతో, భారీ జనసందోహానికి అభివాదం చేస్తూ వైఎస్ జగన్ ముందుకు సాగారు. పులివెందుల వేంపల్లె మండలం నందిపల్లిలోని నందీశ్వర ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేదపండితులు నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొని, స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలని, భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుందని తెలిపారు.నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. 'ఎవరూ అధైర్య పడొద్దు.. మంచి రోజులు వస్తాయి.. సమస్యలు శాశ్వతం కాదు.. వచ్చేది మన ప్రభుత్వమే.. అప్పుడు అందరికీ మంచి జరుగుతుంద్ణి అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. కష్టాలు ఎల్లకాలం ఉండవని, ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలోని భాకరాపురం క్యాంపు కార్యాలయంలో ఆయన వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులతో మమేకమయ్యారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ.. బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని.. అకారణంగా దాడులు చేస్తోందని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్ జగన్ వద్ద వాపోయారు. అందుకు ఆయన స్పందిస్తూ ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం తీరు దారుణంగా ఉందని, హింసాత్మక రాజకీయాలకు పాల్పడటం మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్ట కాలంలో కార్యకర్తలకు అండగా నిలబడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు సూచించారు. వివిధ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు వైఎస్ జగన్ వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి కష్టాలు విన్న ఆయన స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏమి చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సూచించారు. ప్రభుత్వం నుంచి తమకు ఒక్క మేలు కూడా జరగలేదని వచ్చిన వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన వైఎస్ జగన్.. వారి పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధ పడుతున్న దివంగత వైఎస్ రాజారెడ్డి సోదరి కమలమ్మను ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. సింగిల్ విండో మాజీ చైర్మన్ ఈశ్వరయ్యను కూడా ఆయన నివాసంలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వేంపల్లె మండలం నందిపల్లిలోని శ్రీ నందీశ్వర ఆలయంలో నిర్వహించిన నూతన విగ్రహ ప్రతిష్ఠ (శ్రీ పార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామి), కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో వైఎస్ జగన్ పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి హోమాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో స్వామి వారికి అర్చన, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి పెంపొందుతుందని చెప్పారు. నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులను అభినందించారు.

# లడ్డూ కల్తీపై చర్చ జరగాలంటే ఎందుకు పారిపోయారు?

దేవ దేవుడు మిమ్మల్ని క్షమించరని మండిపడ్డారు. మీ దోపిడీని దేవుడు చూస్తున్నాడని.. ఊరుకోడని హెచ్చరించారు. లడ్డూపై చర్చకు రాకుండా ఎందుకు పారిపోతున్నారని ప్రశ్నించారు.చర్చ జరిగితే హెరిటేజ్ నిజాలు బయటపడతాయనే పారిపోయారా అని అన్నారు. హెరిటేజ్-ఇందాపూర్ మధ్య సంబంధం ఉందా లేదా అని ప్రశ్నించారు. మీ దోపిడీని ఆ దేవుడు చూస్తూ ఊరుకోడు అంటూ వ్యాఖ్యానించారు. టీటీడీ చరిత్రలో ఎప్పుడైనా తొక్కిసలాట జరిగిందా అని అన్నారు. ఎప్పుడైనా తొక్కిసలాట జరిగి టీటీడీలో భక్తులు చనిపోయారా అని అడిగారు. చంద్రబాబుకు సీఎం కుర్చీపై ఉన్న శ్రద్ధ దేవుడు, దేవాలయాలపై లేదని విమర్శించారు."రాయలసీమ ఎత్తిపోతల పథకాన్నీ.. నేను చెప్తే చంద్రబాబు ఆపారని.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.. ఇది వాస్తవమా? కాదా? అని మండలిలో ప్రశ్నించాం. దీనిపై సరైన సమాధానం చెప్పడం లేద్ణు అంటూ శాసనమండలి విపక్ష నేతబొత్స సత్యనారాయణ మండిపడ్డారు. గురువారం.. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలనేదే తమ డిమాండ్ అంటూ స్పష్టం చేశారు."తెలంగాణ ముఖ్యమంత్రి చెప్పిన వ్యాఖ్యలను ఖండించలేదంటే ఆర్థిక శాఖ మంత్రి దానికి వత్తాసు పలికినట్టే.. అధికారం ఉపయోగించుకుని రాష్ట్ర ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారు. విలువలను తాకట్టు పెడుతున్నారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాట అబద్దం అని ఎందుకు చెప్పటం లేదు?. వ్యక్తిగత స్వార్థాలు కాదు.. రాష్ట్ర ప్రయోజనాలు మాకు ముఖ్యం.. మాకు అందరితో పరిచయాలు ఉన్నాయి.. అవి అనుబంధం వరకే. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు సమాధానం చెప్పాల్ణి అని బొత్స నిలదీశారు."రాజమండ్రిలో కల్తీ పాలపై ప్రభుత్వం చర్చ జరపడం లేదు. చట్టాన్ని రాజ్యాంగాన్ని చేతిలోకి తీసుకుంటున్నారు. లడ్డులో జంతు కొవ్వు ఉందని చంద్రబాబు చెప్పారు.. కోర్టు వేసిన సిట్ నిగ్గు తేల్చింది. 329 రూపాయలకు హిందూపూర్ డెయిరీ ఉంటే.. ఈరోజు టీటీడీ 650 రూపాయలు కొంటుంది.. హిందూపూర్ డెయిరీకి.. హెరిటేజ్‌కి ఉన్న సంబంధం అదే. ఫస్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అన్నారు.. ఇప్పుడు కో యూనిట్ అంటున్నారు.. డిప్యూటీ సీఎం పెద్ద పెద్ద మాటలు చెప్పారు కదా ఈరోజు ఎందుకు చర్చించలేదు.ఆ దేవదేవుడు కూడా ఇటువంటి దోపిడీలను క్షమించడు. ఈ దోపిడిని అరికట్టాలి. వైఎస్సార్ ఏడుకొండలు జీవో ఇచ్చారు. ఏడుకొండలపై ప్రజలను మభ్య పెట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. 2016లో.. మజ్జిగ సైతం హెరిటేజ్‌లో కొనాలని జీవో ఇచ్చారు. చంద్రబాబు బుర్ర ఏ విధంగా పనిచేస్తుందో అనేదానికి ఇదే నిదర్శనం. మండలిలో ఎందుకు చర్చించడం లేదు.విజయవాడలో పుష్కరాల పేరు చెప్పి చంద్రబాబు ఎన్ని గుళ్లు కూల్చేశారు. శ్రీశైలంలో లాఠీఛార్జి జరిగింది.. ఎవరిని సస్పెండ్ చేశారు. మీకు దేవుడిపైన దేవాలయాల పైన నమ్మకం లేదు.. కేవలం రాజకీయాలు కుర్చీలపైనే. ప్రజలను దగా చేయడం మోసం చేయడమే మీ ఎజెండా. చంద్రబాబు ధన దాహం కోసం దేవదేవుడు ప్రసాదాన్ని సైతం అవమానించారు. దేవదేవుడు ప్రసాదంపైనే అపోహలు సృష్టించారు.చంద్రబాబు నీ వయసుకి గాని ఆ ముఖ్యమంత్రి పదవి గాని న్యాయమా ఇది.. తప్పుని ఒప్పుకోకుండా ఎన్డీబీ రిపోర్ట్ అంటూ అవాస్తవాలు మాట్లాడుతున్నారు. చంద్రబాబు హయాంలోనే నాలుగు ట్యాంకులు పట్టుకోలేదా?. సభలో చర్చ జరిగే వరకు పట్టుబడుతూనే ఉంటాం. చంద్రబాబు మాయ మాటలు, ఊసరవెల్లి మాటలు, ధన దోపిడీ ప్రజలకు తెలిసే వరకు పోరాడతాం. మేము వాకౌట్ చేయలేదు... వారే చైర్మన్ దగ్గరికి వచ్చి హంగామా చేస్తున్నారు. మీ ఇష్టం వచ్చినట్లు చేయటానికి ఇది టీడీపీ ఆఫీస్ కాద్ణు అంటూ బొత్స మండిపడ్డారు.

# రాయలసీమకు ఎవరు ద్రోహం చేశారో అందరికీ తెలుసు

లేదన్న వైసీపీ నేతల విమర్శలకు ధీటుగా బదులిచ్చారు.వైఎస్సార్సీపీ హయాంలో రాయలసీమ ప్రాంతంలో ఏ ప్రాజెక్టునూ పట్టించుకోలేదని విమర్శించారు. గోరకల్లు రిజర్వాయర్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వని వైసీపీ నేతలు.. నేడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో హంద్రీనీవాకైతే తట్ట మట్టి కూడా వేసిన పాపాన పోలేదన్నారు. ఆఖరికి మోటార్ల బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాయలసీమను అభివృద్ధి చేసి చూపించామన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్ అని విమర్శించారు.అనంతరం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కూటమినేతలు సమాధానం చెప్పాలని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సహా.. ఆ పార్టీ సభ్యులంతా డిమాండ్ చేశారు. దీంతో వైసీపీ - కూటమి నేతల మధ్య వాగ్యుద్ధం జరిగింది. తాను చెప్తేనే లిఫ్ట్ పనులు ఆపివేశారన్న తెలంగాణ సీఎం చేసిన వ్యాఖ్యలకు కూటమి నేతలు కట్టుబడి ఉన్నారా అని బొత్స ప్రశ్నించడంతో మండలిలో గందరగోళం నెలకొంది. వైసీపీ సభ్యుల వ్యాఖ్యలపై టీడీపీ మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ ఇరిగేషన్ పై మాట్లాడే హక్కు వైసీపీకి లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. వైసీపీ హయాంలో జేబులు నింపుకునే పనులు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారని మంత్రి నిమ్మల ఆరోపించారు. సీఎంపై చేసిన వ్యాఖ్యలకు వైసీపీ సభ్యులు క్షమాపణలు చెప్పాలని మంత్రులు డిమాండ్ చేశారు. ఇరు సభ్యుల ఆందోళనతో మండలి సమావేశాన్ని చైర్మన్ కొద్దిసేపు వాయిదా వేశారు.శాసనమండలిలో రాయలసీమ ఎత్తిపోతల పథకం (రాయలసీమ లిఫ్ట్) అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నిలిచిపోయిన ఈ ప్రాజెక్టుపై ఇప్పుడు తమను ప్రశ్నించడం ఏంటని కూటమి ప్రభుత్వ మంత్రులు వైసీపీ సభ్యులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాలుగేళ్ల పాటు ఆగిపోయిన పనులకు సమాధానం చెప్పకుండా, ఇప్పుడు ప్రభుత్వంపై బురద చల్లడమేంటని నిలదీశారు.ఈ సందర్భంగా మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ తీరును తీవ్రంగా ఎండగట్టారు. ‹రాయలసీమ లిఫ్ట్ పనులు 2020లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలతో ఆగిపోయాయి. ఈ విషయాన్ని నాటి తెలంగాణ మంత్రి హరీశ్ రావు స్వయంగా ప్రకటించారు. అలాంటప్పుడు, నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం ఏం చేసింది? కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది మీ అసమర్థత కాదా? అని పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ప్రాజెక్టులు కొట్టుకుపోవడానికి కారణమైన జగన్ రెడ్డి ఓ రాయలసీమ ద్రోహి అని వారు అభివర్ణించారు.తమ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. ‹రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో వైసీపీ ప్రభుత్వం సీమకు 1 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. కానీ, మేం హంద్రీనీవా పనులు పూర్తి చేసి 190 రోజుల్లోనే 44 టీఎంసీల నీటిని తరలించాం. ప్రస్తుతం రాయలసీమ ప్రాజెక్టుల్లో 366 టీఎంసీల నీటిని నిల్వ చేశాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లోనే రూ.8 వేల కోట్లు ఖర్చు చేసిందని, తాజా బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించిందని వివరించారు.

# వాళ్లు 420 కాబట్టే 320 నెయ్యి కొన్నారు

సమాధానం పూర్తయిన తర్వాత చర్చకు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. మంత్రి ప్రసంగం తర్వాత ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడేందుకు యత్నించగా.. ఆయన పైకి ఎమ్మెల్సీ ఇజ్రాయెల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన కొందరు సభ్యులు దూసుకెళ్లారు.అనంతరం సభ నుంచి బయటకు వచ్చిన సోము వీర్రాజు మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. తిరుమల లడ్డూకు నెయ్యి సరఫరాపై బాధ్యతగా ఉండాలని అన్నారు. అవసరం అయితే టాటా , రిలయన్స్ సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. వైసీపీ వాళ్లు 42 కాబట్టే.. నెయ్యిని 320కి కొన్నారంటూ సెటైర్లు వేశారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి బహిరంగ మార్కెట్‌లో రూ.2వేల వరకు ఉంటుందని అన్నారు. లడ్డూలో వాడేది అసలు నెయ్యే కాదని కామెంట్ చేశారు. డెయిరీ సంస్థలు సరఫరా చేసే నెయ్యి అనబోరని అన్నారు. తిరుమలలోనే కాదు అన్ని ఆలయాల్లోనూ స్వచ్ఛమైన నెయ్యితతో అడ్డూ తయారు చేయాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఈరోజు రణరంగాన్ని తలపించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య చెలరేగిన వివాదం చివరకు తోపులాట వరకు వెళ్లడంతో సభలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ముగిసిన తర్వాత, ఈ అంశంపై మరింత చర్చ జరపాలని వైసీపీ సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళం మొదలైంది. అయితే, మంత్రి వివరణ పూర్తయిందని స్పష్టం చేసిన మండలి చైర్మన్ మోషేనురాజు... తదుపరి ప్రశ్నకు అవకాశం కల్పించారు. ఈ తరుణంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడేందుకు ప్రయత్నించగా... వైసీపీ సభ్యులు అడ్డుకున్నారు.తమ నిరసన కొనసాగుతుండగానే సోము వీర్రాజుకు మైక్ ఎలా ఇస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ తదితరులు ఒక్కసారిగా వీర్రాజు సీటు వైపు దూసుకెళ్లారు. కేవలం వాగ్వాదానికే పరిమితం కాకుండా, ఆయనపై దాడికి యత్నించడంతో సభలో కలకలం రేగింది. పరిస్థితి విషమిస్తుండటంతో అప్రమత్తమైన మంత్రులు అనిత, గొట్టిపాటి రవికుమార్ వెంటనే సోము వీర్రాజుకు అండగా నిలబడి, వైసీపీ సభ్యులను అడ్డుకున్నారు. ఇరుపక్షాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరగడం, సభ్యులు ఒకరిపై ఒకరు దూసుకురావడంతో సభ నియంత్రణ తప్పింది. ఈ క్రమంలో పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో చైర్మన్ మోషేనురాజు సభను రేపటికి వాయిదా వేశారు.ముందుగా లంగర్ హౌస్‌లోని గాంధీ విగ్రహానికి నివాళి అర్పించి అనంతరం అత్తాపూర్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. అనంతరం బండ్లగూడ జాగిర్ పరిధిలోని మధు పార్కు రిడ్జ్ అపార్ట్‌మెంట్లో నివాస్థితులతో సమావేశం అయ్యారు.అనంతరం హైదర్ షా కోట్ కాలనీలో స్థానికులతో సమావేశమై మాట్లాడారు మూసీ ప్రాజెక్టు పేరుతో ఇళ్లను కూల్చివేయాలని యత్నిస్తే బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకుంటుందని హెచ్చరించారు. మూసినది శుద్ధి కోసం ట్రీట్ మెంట్ ప్లాంట్లు, సివరేజ్ ప్లాంట్లు నిర్మించడం ద్వారా నిజమైన అభివృ ద్ధి సాధ్యమని, కానీ వాటిని పక్కన పెట్టి ప్రజల ఇళ్లపై గడ్డపార వేయడం సరైంది కాదన్నారు.మూసీ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో రామచందర్ రావు ధ్వజమెత్తారు.

## మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భక్తులకు అందుతున్న సేవలు,సౌకర్యాలు అభినందనీయం

**ఎస్. సి, ఎస్. టి, ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు**



మోపిదేవి, ఫిబ్రవరి 27 ( అజయ్ నారగని - నేటి శుభోదయ ) :రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలు, సేవలు అభినందనీయమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు.శుక్రవారం సురేష్ బాబు మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ఈసందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఆలయంలో ధార్మిక,సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల నిర్వహణ,భక్తుల విశ్వాసం మనోభావాలు కాపాడటంలో ఆలయ అధికారులు,సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఆలయ పరిసరా

## డిజిటల్ అరెస్ట్ పేరుతో వృద్ధులను మోసం చేసే యత్నం

**చిలకలపూడి సీఐ షేక్ అబ్దుల్ నబీ అప్రమత్తతతో సైబర్ నేరగాళ్ల కుట్ర భగ్నం.**



మచిలీపట్నం, ఫిబ్రవరి 27 ( అజయ్ నారగని - నేటి శుభోదయ ) ఈడేపల్లి ప్రాంతానికి చెందిన పెద్దిరెడ్డి హరినాథ్ (రిటైర్డ్ బెల్ కంపెనీ ఉద్యోగి) తన భార్యతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇటీవల ఆయనకు ఒక గుర్తు తెలియని నంబర్ నుండి వీడియో కాల్ రావడంతో లిఫ్ట్ చేయగా, ఫోన్‌లో పోలీసు యూనిఫామ్ ధరించిన వ్యక్తి తాను పూణే నుండి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీసీ ) అధికారి అని పరిచయం చేసుకొని, మీపై సీబీఐ కోర్టులో అరెస్ట్ వారెంట్ జారీ అయిందని, నలుగురు ఉగ్రవాదులను అరెస్ట్ చేయగా వారి వద్ద నుండి మీ ఏటీఎం కార్డు స్వాధీనం చేసుకున్నామని, మీరు వారికి సహకరించారని ఆరోపిస్తూ "మిమ్మల్ని డిజిటల్‌గా అరెస్ట్ చేస్తున్నాము" అంటూ భయభ్రాంతులకు గురి చేశాడు.తదనంతరం ఉదయం నుండి సాయంత్రం వరకు వీడియో కాల్‌లోనే ఉంచి, వారి ప్రతి కదలికపై నిఘా ఉంచుతూ మానసిక ఒత్తిడికి గురిచేశారు. ఈ సందర్భంగా ఇంట్లో అద్దెకు ఉంటున్న మణి అనే వ్యక్తి వారి అనుమానాస్పద పరిస్థితిని గమనించి ఆరా తీయగా, "నేను డిజిటల్ అరెస్ట్‌లో ఉన్నాను" అని హరినాథ్ గారు చెప్పడంతో ఇది సైబర్ మోసం కావచ్చని అనుమానించి వెంటనే చిలకలపూడి పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న వెంటనే చిలకలపూడి సీఐ షేక్ అబ్దుల్ నబీ వారి ఇంటికి చేరుకొని వృద్ధ దంపతులకు భరోసా ఇచ్చి ధైర్యం కల్పించారు. అనంతరం నకిలీ పోలీసులను వీడియో కాల్‌లోకి తీసుకుని వెనుక నుండి ప్రశ్నించగా, కంగుతిన్న సైబర్ మోసగాడు వెంటనే కాల్ కట్ చేసి పరారయ్యాడు.ఈ సందర్భంగా సీఐ షేక్ అబ్దుల్ నబీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వి. విద్యా సాగర్ నాయుడు ఆదేశాల మేరకు ప్రజల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, "డిజిటల్ అరెస్ట్" అనే పదం చట్టంలో ఎక్కడా లేదని, ఇది పూర్తిగా సైబర్ నేరగాళ్ల పన్నాగమని తెలిపారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ తరహా మోసాలు చేసి కోట్లు కొల్లగొడుతున్నారని, ఎవరైనా పోలీసుల పేరుతో వీడియో కాల్ చేసి బెదిరించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.సమయానికి స్పందించి సైబర్ మోసాన్ని అడ్డుకున్న చిలకలపూడి సీఐ అబ్దుల్ నబీకి వృద్ధ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు విజ్ఞప్తి: "డిజిటల్ అరెస్ట్" అనే పదం చట్టంలో లేదు. ఇది సైబర్ నేరగాళ్ల కొత్త మోసపూరిత పద్ధతి మాత్రమే. అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద కాల్స్, వీడియో కాల్స్, బెదిరింపులకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. మీరు అవగాహన పొంది, నలుగురికి తెలియచేయాలనీ కోరారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో!..

**ఎం.పి.డి.ఓ ఇమ్మానియల్!..**




వి.ఆర్.పురం, ఫిబ్రవరి27(నేటి శుభోదయ ప్రతినిధి) :మండల ప్రజాపరిషత్ కార్యాలయంనందు పోలవరం జిల్లా కలెక్టర్, ఆదేశములు మేరకు ఎం.పి.డి.ఓ,ఇమ్మానుయేల్,ఎం.పి.పి.కారం లక్ష్మీ, ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శిలతో,రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. ఇమ్మానియేల్, మాట్లాడుతూ, పెన్షన్ పంపిణి ఒకరోజు ముందుగానే అనగా ఫిబ్రవరి 28 వ తారీఖున ఇవ్వడంజరుగుతుందని సూచించారు.సచివాలయ సిబ్బందిచేత ఉదయం ఆరు గంటలకే పెన్షన్ పంపిణీ ప్రారంభించాలని మరియు పెన్షన్ దారుల ఇంటివద్దనే పెన్షన్ పంపిణీ చేయాలని అలాగే వారితో సఖ్యతగా మాట్లాడి వారి మన్ననలు పొందాలని తెలపడం జరిగినదన్నారు.అలాగే పెన్షన్ దారులతో ఐ.వి.ఆర్.ఎస్, గవర్నమెంట్ కాల్స్ వచ్చినప్పుడు పాజిటివ్ రెస్పాండ్ ఇవ్వమని తెలిపారు.అలాగే మీ పంచాయతీలలో పెండింగ్ ఇంటి పన్నుల బకాయిలు కటించాలని సూచించారు.అలానే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.4 యు.ఎఫ్.ఎస్,సర్వేలు సిబ్బంది తోటి ఇన్ టైంలో చేపించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కారం లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

## అంగా రంగా వైభోగంగా మొదలైనా తాళ్లూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి.తీర్థ మహోత్సవాలు



కాకినాడ జిల్లా,జగ్గంపేట ఫిబ్రవరి 27 నేటి శు భోదయ :కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో వేంచేయుచున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద శుద్ధ ఏకాదశి సందర్భంగా ఈ రోజు నుంచి మూడు రోజులు పాటు తీర్థ మహోత్సవాలు అంగా రంగా వైభోగంగా మొదలైనావి , జీయర్ స్వామి మఠం గా పేరు పొందినా ఈ ఆలయనికి.చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు. పాల్గున్నారు.ముందుగా కొనేట్లో స్నానము లు ఆచరించి భక్తి శ్రద్దాలతో స్వామి వారిని దర్శించుకుని కానుకలు సమర్పించుకుని. మొక్కలు నెరవేర్చుకున్నారు. మరియు అధిక సంఖ్యలో భక్తులు అన్నదాన సంతర్పణ పాల్గున్నారు.ఈ రోజు నుంచి మూడు రోజులు పాటు జరగనున్న స్వామి వారి మహోత్సవాలుకు రానున్న,భక్తులు కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సర్వం సిద్ధం చేసినట్టు దేవాలయ అర్చకులు, దేవాదాయ శాఖ ఈవో సి హెచ్ శ్రీనివాస్, సీతా రామయ్య తెలిపారు, భక్తులు కు భద్రత ఏర్పాట్లు,మరియు ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా ఎటువంటి అవాంచిక సంఘటనలు జరగకుండా. పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ లొ పూర్తి చర్యలు తీసుకుంటున్నామని.గండేపల్లి ఎస్ ఐ శివనాగబాబు తెలిపారు



## మీక్షేమం-మాబాధ్యత!.

**జాగ్రత్త తప్పనిసరి పాటించాలి!..**

**ఎస్సై సంతోష్ కుమార్!..**



వి.ఆర్.పురం,ఫిబ్రవరి27(నేటి శుభోదయ ప్రతినిధి) :మీ క్షేమం మా బాధ్యతని ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఎస్సై సంతోష్ కుమార్ పేర్కొన్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రం వి ఆర్ పురం రాజీవ్ సెంటర్లో ప్రజలకు, వాహనదారులకు రోడ్డుభద్రత గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై సంతోష్ కుమార్,మాట్లాడుతూ అతివేగముగా వాహనాలు నడపరాదని, లైసెన్సులు కలిగి ఉండాలని హెల్మెట్ ధరించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ప్రతిఒక్కరూ జాగ్రత్తగా పాటించాలని,సూచనలు చేశారు.అతివేగం ప్రమాదంగా మారుతుందని,ప్రతీ ఒక్కరూ గమనించాలని సూచించారు. పోలీస్ హెచ్చరికను దాటిప్రవర్తిస్తే చట్టంతనపని తనుచేస్తుందని వివరించారు.మీకోసం మేము అవగాహన కల్పించామని ప్రతిఫలం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంకతోటలో ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

**-సీతారాముల ప్రతిష్టా మహోత్సవంలో మండలి వెంకట్రామ్**



చల్లపల్లి, ఫిబ్రవరి 27 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ ): సీతారామ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట చేయడం అభినందనీయమని, సీతారామచంద్రులు గ్రామాన్ని చల్లగా చూస్తాడని అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు.చల్లపల్లి మండలం పాగోలు శివారు లంకతోట గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మంచి కార్యక్రమానికి పిలిచిన ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.వేద పండితులు ప్రత్యేక పూజలు యాగాది క్రతువులు నిర్వహించి నూతన దేవత విగ్రహాలు ప్రతిష్టించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, టిడిపి మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు మేకా బంగారు బాబు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, టీడీపీ నేత వీర్ల మధు, కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## కన్న బిడ్డల్లా హాస్టళ్ల విద్యార్థులను ఆదరించండి

**బీసీ హాస్టళ్లు, గురుకులాల సిబ్బందికి మంత్రి సవిత ఆదేశం**



విజయవాడ, ఫిబ్రవరి 27 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ ): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాళ్లను కన్న బిడ్డల్లా ఆదరించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, పరీక్షల నేపథ్యంలో హాస్టళ్లలో తరుచూ వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. చిన్న పాటి ఆరోగ్య సమస్య తలెత్తినా తక్షణమే ఆ విద్యార్థులకు మెరుగైన వైద్య సేవల నిమిత్తం సమీపంలోని ప్రభుత్వాసుపత్రులకు తరలించాలన్నారు. శ్రీకాకుళం రేళ్ల వీధి బీసీ హాస్టల్ లో డయేరియా కలకలం నేపథ్యంలో మంత్రి సవిత శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విభిన్నమైన వాతావరణ పరిస్థితులున్నాయన్నారు. వర్షాలు, చలి, వేడి...ఇలా భిన్నమైన వాతావరణ పరిస్థితులతో విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే ప్రమాదముందన్నారు. టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కావడంతో, విద్యార్థులను కనిపెట్టుకుని ఉండాలన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో తరుచూ వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల్లో చిన్నపాటి అనారోగ్య లక్షణాలు కనిపించినా, తక్షణమే వారిని సమీప ప్రభుత్వాసుపత్రులకు తరలించాలన్నారు. బయట ఆహారాన్ని హాస్టళ్లలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దన్నారు. కన్నబిడ్డల్లా హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులను ఆదరించాలని డీబీసీడబ్ల్యూవోలు, వార్డెలకు మంత్రి సవిత స్పష్టంచేశారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదని, అటువారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు.

### శ్రీకాకుళం బీసీ హాస్టల్ లో డయేరియా కలకలంపై ఆరా

శ్రీకాకుళం రేళ్ల బీసీ హాస్టల్ లో విద్యార్థులకు డయేరియా సోకడంపై మంత్రి సవిత ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి డీబీసీడబ్ల్యూవో అనురాధ, డీఎంహెచ్వో అనితను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత నలుగురు విద్యార్థులూ కోలుకున్నారని, వారిలో ముగ్గురిని ఇప్పటికే డిశ్చార్జి చేశారని డీబీసీడబ్ల్యూవో అనురాధ మంత్రికి వివరించారు. మరో విద్యార్థి కూడా కోలుకున్నాడన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ రేళ్ల బీసీ హాస్టల్ లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలన్నారు. హాస్టల్ లో మిగిలిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తాజా ఆహారం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే విద్యార్థులకు ఇవ్వాలన్నారు. బీసీ హాస్టల్ లో నీరు నిల్వ ఉండనీయొద్దని మంత్రి సవిత స్పష్టంచేశారు.

## నేడు మాచర్ల పట్టణంలో ఎమ్మెల్యే జూలకంటి పర్యటన..!



మాచర్ల : ఆర్ సీ ఇన్చార్జ్ ఫిబ్రవరి 27 ;నేటి శుభోదయ :పట్టణ పరిధిలోని వినాయకుని గుట్ట 28 వ వార్డులో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం పర్యటించనున్నారు. ముందుగా స్థానికంగా ఉన్న అర్హులకు సామాజిక పింఛన్ల పంపిణీ చేస్తారు. అనంతరం 28, 29 వార్డులలో ఇటీవల రూ. 2 కోట్ల 48 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఆయన పరిశీలిస్తారు. అలానే నిర్మాణ దశలో ఉన్న రోడ్లను సమీక్షిస్తారని శుక్రవారం శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

## నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ రాక

విజయవాడ, న్యూఢిల్లీ ఫిబ్రవరి 27 ( అజయ్ నారగని - నేటి శుభోదయ ): భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్రం లో రెండు రోజులు పర్యటించనున్నారు. ఆయన శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు. ఆదివారం ఉదయం తిరుపతిలో 16 కోర్టు భవనాల కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడి న్యాయవాదు లను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆదివారం మధ్యాహ్నం జస్టిస్ సూర్యకాంత్ విజయ వాడ చేరుకుంటారు. అక్కడి నుండి రాజధాని అమరావతికి వెళ్తారు. ఏపీ జ్యుడీ షియల్ అకాడమీ భవనానికి, హైకోర్టు గెస్ట్ హౌస్ భవనానికి శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయాన్ని ప్రారంభిస్తారు. అదేరోజు సాయంత్రం విజయవాడ, పటమటలోని ఓ కన్వెన్షన్ సెంటర్లో 'మధ్యవర్తిత్వం'పై జరిగే సదస్సులో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం రాత్రికి ఢిల్లీకి తిరిగి వెళ్తారు.

## జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ



ఏలూరు, నేటి శుభోదయ :జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం 2.30 సమయంలో జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన ఎంపీ దాదాపు 45 నిమిషాలు అన్ని విభాగాలను కలియ తిరిగి పలువురు రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న





వైద్యం, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సరైన వైద్యం అందకపోయినా, ఆసుపత్రిలో ఏదైనా ఇబ్బందులు ఎదురైనా తనకు నేరుగా కాల్ చేసి చెప్పాలని రోగులకు, వారి సహాయకులకు ఎంపీ సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబీ కమల ఐసీయూ, డయాలసిస్, అత్యవసర విభాగాలలో అందుతున్న సేవలను ఎంపీకి వివరించారు.

## కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు



రాజమండ్రి, నేటి శుభోదయ :ఏపీలో 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను మహా కుంభమేళా తరహాలో నిర్వహించాలని రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ ఉపసంఘ భేటీలో నిర్ణయించారు. జూన్ 26 నుంచి జులై 7 వరకు 6 జిల్లాల్లో జరిగే ఈ వేడుకలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా.ఈ వేడుకల్లో భాగంగా 369 స్నాన ఘట్టాలు, భక్తుల కోసం టెంట్ సిటీలు, హోమ్ స్టేలు, 434 ఆలయాల మరమ్మతులు వంటి భారీ ఏర్పాట్లు చేయనున్నారు.

## విశ్వభారతి పాఠశాలలో ఘనంగా 'రూట్ టు వింగ్స్' వేడుకలు



గుడివాడ, ఫిబ్రవరి 27 (అజయ్ నారగాని- నేటి శుభోదయ ): విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక, కళలను వెలికి తీయడమే లక్ష్యమని విశ్వభారతి విద్యాసంస్థల అధినేత పొట్లూరి శ్రీమన్నారాయణ అన్నారు.స్థానిక విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్‌లో 'రూట్ టు వింగ్స్' వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలతో పాటు అద్భుతమైన నృత్యాలు చేయడం ఆనందాన్ని ఇచ్చాయని అన్నారు. 'రూట్ టు వింగ్స్' అనే పేరుకు సార్థకత చేకూరుస్తూ, విద్యార్థులకు క్రమశిక్షణ అనే మూలాలను అందిస్తూనే, ఉన్నత శిఖరాలను అధిరోహించేలా వారికి రెక్కలను ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక అంశాల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య రూపకాలు అతిథులను, తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.తొలుత పొట్లూరి శ్రీమన్నారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.



## హానిలేని వైద్యానికి చిరునామా హోమియో

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కళాశాల....80వ వార్షికోత్సవాలు -ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు. వారిలో మరింత జోష్ నింపిన ఎమ్మెల్యే రాము వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే రాముం**

**--ఎమ్మెల్యే రాము**




గుడివాడ ఫిబ్రవరి 27 ( అజయ్ నారగని - నేటి శుభోదయ ): హానిలేని వైద్యానికి చిరునామా హోమియోపతి అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ హోమియో కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు.గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కళాశాల 80వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, హోమియోపితామహుడు డాక్టర్ హనీమూన్ చిత్రపటానికి నివాళులర్పించి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. వేడుకల్లో సందడి చేసిన విద్యార్థుల్లో ఎమ్మెల్యే రాము మరింత జోష్ నింపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దక్షణ భారతదేశంలోనే తొలిగా ఏర్పాటైన గుడివాడ హోమియో కళాశాల, వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. వేడుకల్లో విద్యార్థుల ఉత్సాహం చూస్తుంటే తన కళాశాల రోజులు గుర్తుకువస్తున్నాయనీ అన్నారు. నేటి ఏఐ యుగంలో ఎదురయ్యే సవాళ్లను యువ వైద్యులు సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.రోగులను కేసులుగా చూడకుండా,వారిని అర్థం చేసుకొని నమ్మకంతో కూడిన వైద్యాన్ని అందించాలని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.గుడివాడలో ఉన్న ప్రధాన సంస్థలలో ఒకటిగా బావించి, హోమియో కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని విద్యార్థులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.అనంతరం వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే రాము బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.రమాదేవి, లెక్చరర్స్, ప్రొఫెసర్స్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దక్షిణ కొరియాను నాశనం చేస్తాం: కిమ్ సంచలన ప్రకటన




సియోల్: అమెరికాతో కలిసి తమ దేశ భద్రతకు ముప్పు కలిగిస్తే అణ్వాయుధాలతో దక్షిణ కొరియాకు పూర్తిగా నాశనం చేస్తామని ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ హెచ్చరించారు. దక్షిణ కొరియాను అత్యంత శత్రుదేశంగా భావిస్తూ, అణ్వాయుధాలతో విరుచుకుపడతామన్నారు. అదే సందర్భంలో అమెరికాతో చర్చలకు తమ తలుపులు తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. కాగా, పార్టీ కాంగ్రెస్ ముగింపు సమావేశంలో ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మాట్లాడారు. ఈ సందర్భంగా కిమ్.. దేశ అణ్వాయుధ సైన్యాన్ని బలోపేతం చేయడానికి కొత్త ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. సముద్రంలోంచి ప్రయోగించగల బాలిస్టిక్ క్షిపణులు, ఫిరంగులు, స్వల్ప-శ్రేణి క్షిపణుల వంటి వ్యూహాత్మక ఆయుధాలను విస్తృతం చేయాలన్నారు. చాలా కాలంగా నిలిచిపోయిన చర్చలను అమెరికా తిరిగి ప్రారంభించాలంటే ఉత్తర కొరియాను శత్రుదేశంగా చూడటం విస్మరించాలని సూచించారు. అమెరికాతో సత్సంబంధాలు కొనసాగించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిచ్చారు. అమెరికా-ఉత్తర కొరియా సంబంధాలు పూర్తిగా అమెరికా వైఖరిపై ఆధారపడి ఉంటాయన్నారు. శాంతియుతంగా కలిసి ఉండటానికి లేదా ఘర్షణ కొనసాగింపునకు.. రెండింటికీ తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. అంతకుముందు కిమ్ జోంగ్ ఉన్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆయన తన 13 ఏళ్ల కుమార్తెకు ఒక ముఖ్యమైన బాధ్యతను అప్పగించారు. ఈ బాధ్యతలో ఉత్తర కొరియా క్షిపణి తయారీ విభాగం డైరెక్టర్ పదవి కూడా ఉంది. ఉత్తర కొరియా భద్రతకు కీలకమైన విభాగంగా పరిగణించే క్షిపణి తయారీ బాధ్యతను కిమ్ జోంగ్ ఉన్ తన కుమార్తె కిమ్ జుకు అప్పగించారని దక్షిణ కొరియా నిఘా అధికారులు చెబుతున్నారు. ది చోసున్ డైలీలో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. ఉత్తర కొరియా నియంత తన కుమార్తె పేరును కూడా మార్చి, ఆమెను గుర్తించకుండా ఉండటానికి ఆమెను ఆ పదవికి అప్పగించాడు. కిమ్ జు ఏను క్షిపణి తయారీ విభాగంలో కిమ్ జు హే అని పిలుస్తారు. కిమ్ జు-ఏ 2013లో జన్మించారు. ఆమెను మొదటిసారిగా 2022లో కిమ్ జోంగ్-ఉన్ ప్రజలకు పరిచయం చేశారు. ఆమెను ఉత్తర కొరియాలో "గౌరవనీయురాలు" అని పిలుస్తారు. ఆమె తండ్రిలాగే, కిమ్ జు-ఏ సాంప్రదాయ విద్యపై దృష్టి పెడుతుంది. కిమ్ జోంగ్ ఉన్ స్వయంగా తన కుమార్తెకు దౌత్యం, ఇతర విద్యలను బోధిస్తున్నాడు.

# కళ్లలో కారం కొట్టి... కత్తులతో పొడిచి!

బొమ్మలరామారం, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): తమ అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడన్న కోపంతో యువకుడిపై ఆమె బంధువులు హత్యాయత్నం చేశారు. కళ్లలో కారం కొట్టి.. కత్తులతో పొడిచి మృతి చెందాడనుకుని అక్కడి నుంచి పరారయ్యారు. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఆ యువకుడు సకాలంలో పోలీసులతో పాటు 108 అంబులెన్స్‌కు సమాచారమివ్వటంతో అతడి ప్రాణం దక్కింది. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో ఈ ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్‌కు చెందిన సాటల అజయ్‌కుమార్ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బొమ్మలరామారం మండలం రామలింగంపల్లికి చెందిన యువతితో అతడికి కొంతకాలం క్రితం హైదరాబాద్‌లో పరిచయం కాగా.. ఈ నెల 23న ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న యువతి కుటుంబసభ్యులతో పాటు బంధువులు ఈ నెల 24న ఆమెకు సర్దిచెప్పి అదే రోజు సొంతూరికి తీసుకొచ్చారు. అయితే యువతి బంధువులు ఆమె ఫోన్ నుంచి ఆమెకు తెలియకుండా అజయ్‌తో చాటింగ్ చేసి రామలింగంపల్లి వచ్చేట్లు చేశారు. ఈ నేపథ్యంలోనే అతడు రామలింగంపల్లి సమీపంలోకి రాగానే కళ్లల్లో కారం చల్లి చాకుతో ఛాతీ, ముఖం, వీపు, పక్కటెముకల మీద పొడిచారు. ఈ దాడిలో అతడు మృతి చెందాడనుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే కొనఊపిరితో ఉన్న అజయ్ తెల్లవారుజామున 4 గంటలకు 100కి కాల్ చేయడంతోపాటు 108 అంబులెన్స్‌కు కూడా తన ఫోన్‌తో సమాచారం అందించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయాలతో ఉన్న యువకుడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అజయ్ సోదరుడు ఐలేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో 8 మందిని అదుపులోకి తీసుకున్నామని, మరొకరు పరారీలో ఉన్నారని ఎస్సై బుగ్గ శ్రీశైలం తెలిపారు.



# ముగిసిన రెండు రోజుల ప్రధాని ఇజ్రాయెల్ పర్యటన.. భావోద్వేగ ప్రకటన చేసిన నరేంద్ర మోదీ..!



ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. పర్యటన అంతటా చూపిన ఆప్యాయతకు ఇజ్రాయెల్ దేశానికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తనను వ్యక్తిగతంగా వీడ్కోలు పలికేందుకు బెన్ గురియన్ విమానాశ్రయానికి వచ్చిన ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా నెతన్యాహు వ్యక్తిగత కృతజ్ఞతలు తెలిపారు. 'ఇజ్రాయెల్, మీ ఆప్యాయతకు ధన్యవాదాలు. ప్రధాన మంత్రి నెతన్యాహు, సారా నెతన్యాహు స్వయంగా విమానాశ్రయానికి వచ్చి నాకు వీడ్కోలు పలకడం చాలా హృదయ విదారకమైన అనుభవం. రాబోయే సంవత్సరాల్లో భారతదేశం-ఇజ్రాయెల్ భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందని విశ్వసిస్తున్నాను' అని ఆయన అన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ భావోద్వేగ వీడ్కోలుతో ప్రధానమంత్రి మోదీ రెండు రోజుల చారిత్రాత్మక పర్యటన ముగిసింది. తొమ్మిది సంవత్సరాలలో ఆయన తొలిసారి, ఈ పర్యటనలో భారతదేశం - ఇజ్రాయెల్ ద్వైపాక్షిక సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయి. ఈ పర్యటన సందర్భంగా, ఆవిష్కరణ, సాంస్కృతిక మార్పిడితో సహా వివిధ రంగాలలో 27 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. భారతదేశం - ఇజ్రాయెల్ త్వరలో పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఖీూా) ఖరారు చేస్తాయని ప్రధానమంత్రి మోదీ ప్రకటించారు. హైటెక్, ఆవిష్కరణ రంగాలలో సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి కీ, ఎమర్జింగ్ టెక్నాలజీ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తన ప్రసంగంలో, ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ ఉమ్మడి సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటు లేదని భారతదేశం - ఇజ్రాయెల్ స్పష్టంగా ఉన్నాయని నిస్సందేహంగా పేర్కొన్నారు. ఏ రూపంలోనైనా ఉగ్రవాదాన్ని సహించలేము. ఉగ్రవాదం, దాని మద్దతుదారులకు వ్యతిరేకంగా రెండు దేశాలు భుజం భుజం కలిపి నిలబడతాయని ఆయన ధృవీకరించారు. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం భారతదేశ భద్రతతో నేరుగా ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో చర్చలు - శాంతియుత పరిష్కారాలకు భారతదేశం నిరంతర మద్దతు తెలుపుతుందని, ఉద్రిక్తతలను తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి మోదీ వెల్లడించారు. శాంతికి మార్గంగా గాజా శాంతి ప్రణాళికను ఆయన ప్రత్యేకంగా స్వాగతించారు. స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తిగా మద్దతు ఇస్తుందని, మానవాళి ఎప్పుడూ సంఘర్షణ బాధితురాలిగా మారకూడదని పేర్కొన్నారు. ఉమ్మడి మీడియా సమావేశంలో, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రధాన మంత్రి మోదీ పర్యటనను అద్భుతమైనదిగా, అసాధారణంగా అభివర్ణించారు. తక్కువ వ్యవధి ఉన్నప్పటికీ, ఇది చాలా హృదయాన్ని కదిలించేదన్నారు. అంతకుముందు రోజు పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం భావోద్వేగ ప్రభావాన్ని ఆయన ప్రశంసించారు. అది ఇజ్రాయెల్‌లోని ప్రతి ఒక్కరి కళ్ళలో కన్నీళ్లు తెప్పించలేదని అన్నారు. కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, నెతన్యాహు ఇజ్రాయెల్ భారతదేశం అచంచలమైన స్నేహానికి ఎంతో రుణపడి ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య వ్యక్తిగత సంబంధాలను ప్రతిబింబిస్తూ, వారి వివాహానికి ముందు టెల్ అవీవ్‌లోని ఒక భారతీయ రెస్టారెంట్‌లో తన భార్య సారాతో అద్భుతమైన భోజనాన్ని ఆస్వాదించడం గురించి వ్యక్తిగత కథను పంచుకున్నారు. రెండు దేశాల మధ్య ప్రతిభావంతులు, ఆలోచనలు, భావాలు సమావేశమయ్యే అవకాశాలను ఇజ్రాయెల్ నాయకుడు నెతన్యాహు ప్రస్తావించారు. ఈ సంబంధం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశంలో త్వరలో ప్రభుత్వానికి మధ్య ప్రభుత్వానికి (+2+) సమావేశం నిర్వహించే ప్రణాళికలను ఆయన ప్రకటించారు. చర్చలకు ప్రముఖ మంత్రులను ఆహ్వానించే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# భూముల సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం



ఆంధ్రప్రదేశ్ శాసనసభ గురువారం 'ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల (బదలాయింపు నిషేధం) (సవరణ) బిల్లు-2026' ను ఆమోదించింది. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల స్థాపనకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను సులభతరం చేయడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం. గతంలో 1977 నాటి చట్టం ప్రకారం.. భూమి లేని పేదలకు సాగు కోసం కేటాయించిన అసైన్డ్ భూములను విక్రయించడం లేదా లీజుకు ఇవ్వడం నిషిద్ధం. అయితే, తాజా సవరణ ద్వారా ప్రభుత్వం ఈ భూములను దీర్ఘకాలిక లీజు ప్రాతిపదికన సేకరించి, క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఉపయోగించుకోనుంది. 10,000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టులు: రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం.. ఈ భూములను 'ఏపీ రూరల్ అగ్రికల్చర్ పవర్ లిమిటెడ్' (గతంలో ఏపీ గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్)కు లీజుకు ఇచ్చేందుకు వీలు కల్పించింది. ఈ భూములను వ్యవసాయేతర అవసరాలకు కూడా వాడుకోవచ్చు. ఏపీ సమీకృత క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 ద్వారా 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచాలని, తద్వారా ₹10,00,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో జారీ చేసిన 2025 ఆర్డినెన్స్ స్థానంలో ఈ కొత్త సవరణ బిల్లును రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో ప్రవేశపెట్టారు. దీనితో పాటు, 'ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల (సవరణ) బిల్లు-2026' కు కూడా అసెంబ్లీ ఆమోదం తెలిపింది. 'స్వర్ణాంధ్ర', 'వికసిత్ భారత్-2047' లక్ష్యాల సాధనలో భాగంగా సచివాలయ సిబ్బంది బాధ్యతలు, విధులను పునర్వ్యవస్థీకరించేందుకు ఈ సవరణ చేశారు.

# నేడు హైదరాబాద్‌లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.. ఎప్పుడు.. ఎక్కడంటే




డ్రైవింగ్ చేసే వారి చూపు బాగుంటేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి. ట్రాన్స్‌పోర్ట్ చేసే డ్రైవర్లు నిత్యం భారీ వాహనాలతో రోడ్లపై తిరుగుతూ ఉంటారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో రహదారి భద్రతను పెంపొందించే దిశగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం మరో ముందడుగు వేసింది. 'డ్రైవ్ అలైవ్' (ణతీఱఙవ ూశ్రీఱఙవ) కార్యక్రమంలో భాగంగా, నిత్యం రోడ్లపై ఉంటూ ప్రజల రవాణా బాధ్యతను మోసే భారీ వాహనాల డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరం శుక్రవారం (ఫిబ్రవరి 27) నాడు నిర్వహించబడుతోంది. దీని కోసం యూసుఫ్‌గూడలోని సవేరా ఫంక్షన్ హాల్‌ను వేదికగా ఎంపిక చేశారు. జూబ్లీహిల్స్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ వైద్య శిబిరం మధ్యాహ్నం 2 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగుతుంది. వారికే ఉచిత పరీక్షలు రహదారి ప్రమాదాలను అరికట్టడంలో డ్రైవర్ల దృష్టి (ఎఱంఱశీఅ) అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వారికి మరియు నిత్యం రద్దీగా ఉండే రోడ్లపై వాహనాలు నడిపే వారికి కంటి చూపు సరిగ్గా ఉండటం తప్పనిసరి. ఈ నేపథ్యంలో ఈ క్రింది విభాగాల డ్రైవర్లు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది: నగరంలో నిరంతరం తిరిగే వాటర్ ట్యాంకర్ల డ్రైవర్లు తప్పనిసరిగా హాజరు కావాలి. విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటి పరీక్షలు అత్యవసరం. సాధారణ ప్రయాణికులను చేరవేసే ఆటో డ్రైవర్లు కూడా ఈ శిబిరంలో పాల్గొనవచ్చు. ఈ శిబిరంలో కేవలం పరీక్షలు నిర్వహించడమే కాకుండా, కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించిన డ్రైవర్లకు ఉచితంగా కళ్లద్దాలను కూడా పంపిణీ చేయనున్నారు. 'డ్రైవ్ అలైవ్' కార్యక్రమం ప్రాముఖ్యత హైదరాబాద్ పోలీసులు చేపట్టిన 'డ్రైవ్ అలైవ్' కార్యక్రమం ఉద్దేశ్యం ప్రాణనష్టాన్ని నివారించడం. రోడ్డు ప్రమాదాల్లో చాలా వరకు డ్రైవర్ల అజాగ్రత్త లేదా శారీరక అసౌకర్యం వల్లే జరుగుతుంటాయి. ముఖ్యంగా కంటి చూపులో లోపాలు ఉండటం వల్ల మలుపుల వద్ద, రాత్రిపూట ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల వెలుతురులో డ్రైవర్లు ఇబ్బంది పడుతుంటారు. ఇటువంటి శిబిరాల ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడం వల్ల రోడ్డు భద్రత మెరుగుపడుతుంది. డ్రైవర్లకు అధికారుల సూచనలు ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ మాట్లాడుతూ, డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని, ముఖ్యంగా కంటి చూపు విషయంలో ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచితంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని నగరం నలుమూలల నుంచి వచ్చే డ్రైవర్లు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. నేటి ఆధునిక కాలంలో ఒత్తిడితో కూడిన డ్రైవింగ్ వృత్తిలో ఉన్న వారికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఊరటనిస్తాయి. యూసుఫ్‌గూడ పరిసర ప్రాంతాల్లోని డ్రైవర్లు నిర్ణీత సమయానికి సవేరా ఫంక్షన్ హాల్‌కు చేరుకుని తమ కంటి పరీక్షలు పూర్తి చేసుకోవాల్సిందిగా ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రెండు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం

**త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం**

**ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో భారత ప్రధాని మోదీ భేటీ**

**కీలక రంగాల్లో కలిసికట్టుగా పని చేయాలని తీర్మానం**

**భారత్, ఇజ్రాయెల్ మధ్య 17 ఒప్పందాలపై సంతకాలు**

జెరూసలేం: భారత్, ఇజ్రాయెల్ దేశాలు కాల పరీక్షకు నిలిచిన తమ అనుబంధాన్ని ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకున్నాయి. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని, ఇందుకోసం చర్చలు వేగవంతం చేయాలని నిర్ణయానికొచ్చాయి. గాజా శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఘర్షణల వల్ల మానవత్వం బలి కావొద్దని అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ గురువారం జెరూసలేంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. భారతదేశ రక్షణ ప్రయోజనాలు మధ్య ఆసియాలో శాంతి, స్థిరత్వంతో ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నాయని మోదీ ఉద్ఘాటించారు. కల్లోలిత గాజాలో సాధ్యమైనంత త్వరగా శాంతియుత పరిస్థితులు నెలకొనాలని కోరుకుంటున్నట్లు స్పష్టంచేశారు. మోదీ, నెతన్యాహూ భేటీ సందర్భంగా భారత్, ఇజ్రాయెల్ మధ్య మొత్తం 17 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. కృత్రిమ మేధ(ఏఐ), వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, తయారీ, సంస్కృతి, సముద్ర సంబంధిత వారసత్వ బంధం, వ్యవసాయం తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవడమే ధ్యేయంగా ఇరుదేశాలు ఈ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అంతేకాకుండా రక్షణ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం బదిలీ చేసుకోవడం ద్వారా మిలటరీ హార్డ్‌వేర్ అభివృద్ధి, ఉత్పత్తి విషయంలో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించాయి.

ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం

మోదీ, నెతన్యాహు సమావేశంలో అమెరికా-ఇరాన్ ఘర్షణ అంశంతోపాటు మధ్య ఆసియా పరిణామాలు ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చాయి. సమస్యలు, సంక్షోభాలను సంప్రదింపులు, దౌత్య మార్గాలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడానికి శాంతియుత పరిష్కారం కోసం తమవంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్, ఇజ్రాయెల్ దేశాలు తమ సంబంధాన్ని 2017లో వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాయి. తాజాగా ఆ బంధం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది.

### ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదు



ఆర్థిక సహకారమే రెండు దేశాలకు గ్రోత్ ఇంజన్ అని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. పరస్పరం పెట్టుబడులను ప్రోత్సహించుకోవడానికి గత ఏడాది ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందంపై సంతకాలు చేశామని వెల్లడించారు. అతి త్వరలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదుర్చుకోబోతున్నామని ప్రకటించారు. ఇరుదేశాలకూ లబ్ధి చేకూర్చేలా ఈ ఒప్పందం ఉంటుందన్నారు. ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాటం సాగించాలని తాము నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదన్నారు. అత్యాధునిక సాంకేతికతల విషయంలో ఇజ్రాయెల్‌తో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంటామన్నారు. ఏఐ, క్వాంటమ్, క్రిటికల్ మినరల్స్ విషయంలో సహకారాన్ని వేగవంతం చేస్తామని వివరించారు. భారత యూపీఐ సేవలను ఇజ్రాయెల్‌లో ప్రవేశపెట్టడానికి ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. రక్షణ రంగంతోపాటు పౌర అణు ఇంధనం, అంతరిక్ష రంగాల్లో సహకారాన్ని మరింత పటిష్టం చేసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదనకు సాంకేతిక సాయం అందించడానికి ఇజ్రాయెల్‌తో కలిసి 'సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్' సంఖ్యను పెంచుతామన్నారు. నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టిన దేశాలకే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ స్పష్టంచేశారు. భారత్, ఇజ్రాయెల్ ఈ రంగంలో కలిసి పని చేస్తాయన్నారు.

### ఎఫ్‌టీఏపై మూడు నెలల్లో చర్చలు

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై తదుపరి దశ చర్చలు మే నెలలో జరుగుతాయని కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. నాలుగు రోజులపాటు జరిగిన మొదటి దశ చర్చలు ఇటీవలే ముగిశాయి. వస్తువులు, సేవల్లో వాణిజ్యం, మేధో సంపత్తి హక్కులు, డిజిటల్ ట్రేడ్ వంటి అంశాలపై ఇరుపక్షాలు సంప్రదింపులు జరిపాయి. భారత్, ఇజ్రాయెల్ మధ్య వాణిజ్యం 3.62 బిలియన్ డాలర్లకు చేరింది. ఆసియాలో ఇజ్రాయెల్‌కు రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి భారత్ కావడం విశేషం.

### టెక్ కంపెనీలకు ఆహ్వానం

భారత్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని ఇజ్రాయెల్ టెక్నాలజీ కంపెనీలను మోదీ ఆహ్వానించారు. భారత యువతతో కలిసి పనిచేయాలని కోరారు. జెరూసలేంలో ఏఐ, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయానికి సంబంధించిన ప్రదర్శనను బెంజమిన్ నెతన్యాహూతో కలిసి మోదీ తిలకించారు. దీనిపై 'ఎక్స్'లో పోస్టుచేశారు.

### 'భారతీయ' యూదులతో మోదీ భేటీ

భారతీయ మూలాలున్న యూదులతో ప్రధాని మోదీ గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారితో ఆత్మీయంగా సంభాషించారు. ఇజ్రాయెల్‌లో 85 వేల మందికిపైగా భారతీయ మూలాలున్న యూదులు ఉన్నారు. వీరిలో చాలామంది భారత్ నుంచి వలసవచ్చినవారే. ప్రధాని మోదీ మాటల మనిషి కాదు.. చేతల మనిషి అని యూదు ప్రముఖుడు, అష్కెలాన్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ రికీ షాహ్ అన్నారు. మోదీతో భేటీ కావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తంచేశారు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో రెండు రోజుల పర్యటన పూర్తిచేసుకొని గురువారం సాయంత్రం స్వదేశానికి బయలుదేరారు.


### ఇజ్రాయెల్ అధ్యక్షుడితో మాటామంతి

ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌తో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇరుదేశాల స్నేహానికి గుర్తుగా హెర్జోగ్ అధికారిక నివాసం వారిద్దరూ కలిసి తొలుత 'ఓక్' మొక్క నాటారు. అనంతరం భేటీలో కీలక అంశాలపై చర్చించుకున్నారు. విద్య, స్టార్టప్‌లు, నవీన ఆవిష్కరణలు, టెక్నాలజీ, అనుసంధానం తదితర అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. భారత్‌లో పర్యటించాలంటే హెర్జోగ్‌ను మోదీ ఆహ్వానించారు.

### యాద్ వశేమ్ స్మారకం వద్ద నివాళులు

జెరూసలేంలో యాద్ వశేమ్ స్మారకాన్ని ప్రధాని మోదీ సందర్శించారు. మారణహోమంలో బలైపోయిన యూదులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మోదీ వెంట బెంజమిన్ నెతన్యాహూ కూడా ఉన్నారు. 'హాల్ ఆఫ్ నేమ్స్'ను వారు సందర్శించారు. మారణహోమంలో ప్రాణాలు కోల్పోయిన తమ బంధువుల పేర్లను మోదీకి నెతన్యాహూ చూపించారు.

# పేదలు కాదు వాళ్లు పెయిడ్ ఆర్టిస్టులు.. ఖమ్మంలో ఇండ్ల బాధితులపై పొంగులేటి ప్రేలాపన



। హైదరాబాద్, ఫిబ్రవరి 26(నమస్తే తెలంగాణ): కండ్ల ముందు తమ ఇండ్లు కూలగొడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పుట్టెడు దు:ఖంతో కుమిలిపోతున్న బాధితులపై రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి, ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రేలాపనలు చేశారు. వారిని కించపరిచేలా, వారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారు. అక్కడ ఆందోళన చేస్తున్న వారందరినీ పెయిడ్ ఆర్టిస్టులతో పోల్చారు. వాళ్లలో ఎవరూ నిజమైన బాధితులు కాదనేలా వ్యాఖ్యానించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సచివాలయంలో గురువారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఖమ్మంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లు కూలగొడుతున్నదంటూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఓవైపు కండ్ల ముందు ఇండ్లు కూలగొడుతున్నప్పటికీ వాటిని ఆయన సమర్థించుకోవడం గమనార్హం. ఓ వైపు పేదల ఇండ్లు కూలగొడుతూ వారికి నిలువ నీడ లేకుండా చేస్తూనే.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా తమది పేదల ప్రభుత్వమని, తమ పేటెంటే పేదోళ్లని, వాళ్ల ఆశీర్వాదంతోనే ప్రభుత్వం నిలబడిందంటూ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తమ ప్రభుత్వం నిజమైన పేదలను ఎప్పుడూ విస్మరించబోదని, వారిని ఇబ్బందులు పెట్టబోదని చెప్పారు. ఒకవేళ ఇండ్లు కోల్పోతున్న వారిలో పేదవాళ్లు, నిరుపేద అభాగ్యులెవరైనా ఉంటే వారిలో అర్హులైన వారికి, గతంలో ఏ పథకం తీసుకోని వారికి తగు న్యాయం చేస్తామని తెలిపారు. అంతేగానీ పేదల ఇండ్ల కూల్చివేతను ఆపేస్తామని మాత్రం మంత్రి చెప్పలేదు. అంటే ఇకపై కూడా పేదల ఇండ్ల కూల్చివేత కొనసాగుతుందని ఆయన పరోక్షంగా చెప్పడం గమనారం.

# రాజమౌళి తండ్రిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలే కారణం

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఎస్ ఎస్ రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ చిక్కుల్లో పడ్డారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఆయన్ను చిక్కుల్లో పడేలా చేశాయి. ఆయన చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్‌ను అవమానించేలా ఉన్నాయని ఆరోపిస్తూ దళిత సంఘాల నాయకులు పోలీసులను ఆశ్రయించారు. తెలంగాణ మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ నేతృత్వంలో ఒక బృందం గురువారం హైదరాబాద్‌లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో విజయేంద్రప్రసాద్‌పై అధికారికంగా ఫిర్యాదు చేసిందని ప్రముఖ వార్తా పత్రిక ఈనాడు తన కథనంలో పేర్కొంది. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన 'రమాబాయి అంబేద్కర్ స్మారక పురస్కారాల' ప్రధానోత్సవ కార్యక్రమంలో విజయేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదానికి కేంద్రబిందువయ్యాయి.

### అసలు వివాదం ఏమిటి

ఫిర్యాదుదారుల కథనం ప్రకారం, ఆ కార్యక్రమంలో విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ చరిత్రకు సంబంధం లేని, ఆధారాలు లేని అంశాలను ప్రస్తావించారని ఆరోపించారు. అంబేద్కర్ గౌరవానికి భంగం కలిగేలా ఆయన మాటలు ఉన్నాయని బత్తుల రాంప్రసాద్ పేర్కొన్నారు. విజయేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలకు చరిత్రలో ఎక్కడా ఆధారాలు లేవని, ఆయన కేవలం ఊహాజనిత అంశాలను అంబేద్కర్ జీవితానికి ముడిపెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.



### అవమానకరమైన వ్యాఖ్యలు

ఒక మహోన్నత వ్యక్తిని ఉద్దేశించి ఇటువంటి బాధ్యతారహితమైన మాటలు మాట్లాడటం సమంజసం కాదని, ఇది కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### చర్యలు తీసుకోవాలని డిమాండ్

విజయేంద్రప్రసాద్ కేవలం ఒక రచయిత మాత్రమే కాకుండా, దేశ అత్యున్నత సభ అయిన రాజ్యసభలో సభ్యుడిగా ఉన్నారని, అటువంటి వ్యక్తి రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం చట్టవిరుద్ధమని నాయకులు వాదించారు. ఆయనపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు ఇతర సంబంధిత సెక్షన్ల కింద కేసు

నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని సైఫాబాద్ పోలీసులను డిమాండ్ చేశారు.


ఈ ఫిర్యాదు కార్యక్రమంలో బత్తుల రాంప్రసాద్‌తో పాటు పలువురు దళిత సంఘాల నాయకులు అరుణ్ కుమార్, ఎం. వెంకటస్వామి, ఆదర్శ్ మౌర్య తదితరులు పాల్గొన్నారు. ఈ అంశంపై పోలీసులు ప్రాథమిక విచారణ జరిపి, చట్టపరంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వ్యవహారం పోలీసుల పరిధిలో ఉంది. విజయేంద్రప్రసాద్ ఈ ఆరోపణలపై ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఆయన క్షమాపణలు చెప్పకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని మాల సంక్షేమ సంఘం నేతలు హెచ్చరించారు.

## ఎవరికీ జవాబుదారీతనం లేదు : రాహుల్



న్యూఢిల్లీ : మంగళవారం తెల్లవారుజామున గ్రేటర్? నోయిడా 150 ప్రాంతంలో మురుగు కాలువలో కారు పడి 27 ఏళ్ల యువరాజ్? మెహతా అనే వ్యక్తి మృతి చెందాడు. ఇతను సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. ఈ ఘటనపై జవాబుదారీతనం లేకపోవడంపై లోక్?సభ ప్రతిపక్షనేత రాహుల్? గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్?లోని యోగి ప్రభుత్వంపై ఆయన తీవ్రంగా విమర్శలు చేశారు. 'రోడ్లు, వంతెనలు, మంటలు, నీరు మనుషుల్ని చంపుతాయి. అవినీతి, ఉదాసీనత సైతం చంపేస్తుంది. భారత దేశ పట్టణాల పతనానికి డబ్బు, సాంకేతికత లేదా పరిష్కారాలు లేకపోవడం కారణం కాదు.. కేవలం జవాబుదారీతనం లేకపోవడం వల్లే జరుగుతుంది. టిఐఎన్?ఎ : దేర్? ఈజ్? నో అకౌంటబులిటీ' రాహుల్? ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనపై చర్యలు తీసుకుంటామని గౌతమ్? బుద్ధ నగర్? సబ్? డివిజనల్? మెజిస్ట్రేట్? సదర్? అశుతోష్? గుప్తా వెల్లడించారు. కుమారుడి మరణంపై యువరాజ్? తండ్రి రాజ్?కుమార్? మెహతా మీడియాతో మాట్లాడుతూ.. 'నా కొడుకు ప్రాణాల్ని రక్షించుకోవడానికి ఎంతో ప్రయత్నించాడు. అక్కడున్న ప్రజల్ని కాపాడమని కేకలు వేశాడు. కానీ అక్కడున్న జనం చూస్తూ ఉండిపోయారే తప్ప సహాయం చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. పైగా వీడియోలు తీసుకున్నారు. నా కొడుకు ప్రాణాల్ని కాపాడుకోవడానికి రెండు గంటలు కష్టపడ్డాడు. ఆ సమయంలో అక్కడున్న అధికారులు, సిబ్బంది నా కొడుకును కాపాడలేదు. వారి దగ్గర ఎవరూ డ్రైవర్లు లేరు. ఈ సంఘటన జరగడానికి పరిపాలన నిర్లక్ష్యమే కారణం' అని ఆయన అన్నారు.

## గవర్నర్ ప్రసంగంలో తప్పులను సరిచేసిన ముఖ్యమంత్రి విజయన్



తిరువనంతపురం : కేరళ అసెంబ్లీలో మంగళవారం అసాధారణ ఘటన చోటుచేసుకుంది. ఈ ఏడాదిలో మొదటి అసెంబ్లీ సమావేశాలనుద్దేశించి గవర్నర్? రాజేంద్ర విశ్వనాథ్? అర్లేకర్? ప్రసంగించారు. గవర్నర్? నిష్క్రమించిన తర్వాత విధాన ప్రసంగంలోని కొన్ని తప్పులను ముఖ్యమంత్రి విజయన్? సరిచేశారు. గవర్నర్?కి వీడ్కోలు పలికిన తర్వాత, విజయన్? అసెంబ్లీకి తిరిగివచ్చి, విధాన ప్రసంగంలో 12,15 మరియు 16 పేరాలకు గవర్నర్? మార్పులు చేశారని ప్రకటించారు. కొన్ని భాగాలను తొలగించినప్పటికీ.. గవర్నర్? వాటిని చేర్చారని విజయన్? పేర్కొన్నారు. రాష్ట్రమంత్రి మండలి ఆమోదించిన ప్రసంగం ప్రకారం.. పేరా 12లో ఈ విధంగా ప్రారంభమైంది. " సామాజిక మరియు సంస్థాగత విజయాలు ఉన్నప్పటికీ, ఆర్థిక సమాఖ్యవాద రాజ్యాంగ సూత్రాలను బలహీనపరిచే కేంద్ర ప్రభుత్వ వరుస ప్రతికూల చర్యల కారణంగా కేరళ తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది" అని ఉంది. "సామాజిక మరియు సంస్థాగత విజయాలు ఉన్నప్పటికీ, అడ్వాన్సుల కోత కారణంగా తలెత్తే తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని కేరళ ఎదుర్కొంటోంది" అని అర్లేకర్? తన ప్రసంగంలో మార్చి చదివారు. పేరా 15లో గవర్నర్? ఈవిభాగాన్ని తొలగించారు. "రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులు చాలాకాలంగా పెండింగ్?లో ఉన్నాయి. మాప్రభుత్వం ఈ అంశాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వీటిని రాజ్యాంగధర్మాసనానికి నివేదించారు". పేరా 16లో క్యాబినెట్? ఆమోదించిన విభాగం ఈ విధంగా ఉంది. "పన్ను వికేంద్రీకరణ మరియు ఫైనాన్స్? కమిషన్? గ్రాంట్లు రాష్ట్రాల రాజ్యాంగ హక్కులు. దాతృత్వ చర్యలు కాదు. ఈ విధిని నిర్వహిస్తున్న రాజ్యాంగ సంస్థలపై ఒత్తిడి సమాఖ్య సూత్రాలను దెబ్బతీస్తుంది". గవర్నర్? ఈ సెక్షన్? ముందుమాటను "నా ప్రభుత్వం భావిస్తుంది" అని చేర్చారని విజయన్? హైలెట్? చేశారు. "భారత రాజ్యాంగ స్ఫూర్తికి, కేరళ అసెంబ్లీ పూర్వ ప్రమాణాలకు కట్టుబడి, రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగమే ప్రమాణమవుతుందని విజయన్? పేర్కొన్నారు. ఏడాది ప్రారంభంలో మొదటి సమావేశాల్లో గవర్నర్? శాసనసభనుద్దేశించి ప్రసంగిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన విధాన ప్రసంగాన్ని గవర్నర్? సభలో ప్రసంగించాల్సి వుంటుంది. కావున క్యాబినెట్? ఆమోదించిన 12,15 మరియు 16పేరాలు చెల్లుబాటు అవుతాయి" అని విజయన్? సభలో పునరుద్ఘాటించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్? 176 ప్రకారం.. సార్వత్రిక ఎన్నికల తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో, ప్రతి ఏడాది మొదటి సమావేశాల ప్రారంభంలో గవర్నర్? అసెంబ్లీనుద్దేశించి ప్రత్యేక ప్రసంగం చేయాల్సి వుంటుంది. 2026లో మంగళవారం మొదటి అసెంబ్లీ సెషన్?, 15వ కేరళ అసెంబ్లీ 16వ మరియు చివరి సమావేశం. ఈ ఏడాది చివరలో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## పండక్కి రికార్డు ఎపి ఆర్‌టిసికి గల్లాపెట్టె ఫుల్లు ..!



అమరావతి : ఈ ఏడాది సంక్రాంతి ఎపిఎస్ఆర్‌టిసి గల్లాపెట్టె నింపింది. ఆదాయ ఆర్జనలో ఎపిఎస్ఆర్‌టిసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో జనవరి 19 న ఒక్కరోజే రూ.27.68 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. నిన్న ఒక్కరోజే 50.6 లక్షల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసింది. ఆర్టీసీ చరిత్రలో ఒకేరోజులో ఇంత ఆదాయం ఆర్జించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది, సూపర్?వైజర్లను ఆర్టీసీ ఎండీ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు ఉచిత ప్రయాణాన్ని కూడా జోరుగా చేశారు. ఈ నెల 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ ఏపీఎస్? ఆర్టీసీలో లక్షలాది మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు రాకపోకలను సాగించారని ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. ప్రయివేటు బస్సుల్లో ప్రయాణపు ఛార్జీలు ఎక్కువగా ఉండటంతో పాటు రైళ్లన్నీ ఫుల్లు కావడంతో ఆర్టీసీకి భారీగా ఆదాయం సమకూరింది.

## పంజాబ్ కేసరి వార్తాపత్రిక ప్రింటింగ్‌కు అనుమతించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : పంజాబ్ కేసరి గ్రూప్ వార్తాపత్రిక ప్రింటింగ్‌కు సుప్రీంకోర్టు మంగళవారం అనుమతించింది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు నిర్ణయం కారణంగా.. కొన్ని సంచికల ప్రచురణ ప్రభావితమవుతుందన్న పంజాబ్? కేసరి గ్రూప్? చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సూర్యకాంత్? నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. "మా వార్తాపత్రిక ఒక కథనం కారణంగా నిలిచిపోకూడదు. మా ప్రెస్‌కు విద్యుత్? సరఫరా నిలిపివేయబడింది" అని వార్తాపత్రిక తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్? రోహిత్గి కేసును అత్యవసర విచారణ కోసం ప్రస్తావిస్తూ పేర్కొన్నారు. "ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా పంజాబ్? కేసరిలో ప్రచురితమైన కథనం కారణంగా, ప్రింటింగ్ ప్రెస్‌లకు విద్యుత్? సరఫరా నిలిపివేయబడింది. యజమానుల హోటళ్లు మూసివేయబడ్డాయి. వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబడ్డాయి" అని ముకుల్? రోహిత్గి కోర్టుకు తెలిపారు. పంజాబ్? మరియు హర్యానా హైకోర్టు పిటిషన్?ను విచారించి తీర్పును రిజర్వ్ చేసిందని అన్నారు. అయితే మధ్యంతర ఉపశమనం మంజూరు కాలేదని ఆయన చెప్పారు. పంజాబ్ కేసరి గ్రూప్ కాలుష్య నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలిందని ఆప్? తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. "ఇరుపక్షాల హక్కులకు భంగం వాటిల్లకుండా, కేసు యోగ్యతపై ఎటువంటి అభిప్రాయాలు వ్యక్తం చేయకుండా, పంజాబ్ కేసరి ప్రింటింగ్? ప్రెస్?లు నిరంతరాయంగా కొనసాగాలని మరియు ఇతర ఆస్తులకు సంబంధించి యథాతథ స్థితిని కొనసాగించాలి" అని ధర్మాసనం ఆదేశించింది. పంజాబ్? మరియు హర్యానా హైకోర్టు ఆగ్రూప్ పిటిషన్‌పై తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రింటింగ్? ప్రెస్?లను అనుమతించే తమ ఉత్తర్వులు వారం పాటు కొనసాగుతాయని ధర్మాసనం పేర్కొంది.

# అందరికీ అమ్మమ్మ

## జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్



"నా ఫ్రెండ్?కు ఫోన్? చేస్తే 'ఇప్పుడు రాకు, సీరియల్? చూస్తున్నా' అంది. అమ్మమ్మలు నానమ్మలు సీరియల్స్? చూస్తుంటే పిల్లలకు ఎవరు కథలు చెప్తారని పిల్లల కోసం రాయడం మొదలుపెట్టాను. అలా దేశానికే 'ఆచి' (అమ్మమ్మ) అయ్యాను" అన్నారు సుధామూర్తి. 50 ఏళ్ల వయసులో రాయడం మొదలుపెట్టి తన 50వ పుస్తకం వెలువరించిన సందర్భంగ 'జైపూర్? లిటరేచర్? ఫెస్టివల్?'లో వేలాది ప్రేక్షకులతో ఆమె మాట్లాడారు. తన మనవరాలిని దృష్టిలో పెట్టుకుని పిల్లలందరి కోసం కథలెలా రాస్తున్నారో వివరించారు. 'మా కాలం అమ్మమ్మలు, నానమ్మల్లా ఇప్పటి అమ్మమ్మలు, నానమ్మలు లేరు. వాళ్లు సీరియల్స్?తో బిజీగా ఉన్నారు. కుంకుమ్? తన అత్తగారిని మెప్పిస్తుందా లేదా అని వారి టెన్షన్?. కుంకుమ్? ఒక పాత్ర అట. లేదంటే వాళ్లకు వాట్సప్? గ్రూపులున్నాయి. వాటిలో బిజీగా ఉంటున్నారు. మరి పిల్లలకు మంచి విషయాలు ఎవరు చెప్పాలి... ఎలా చెప్పాలి... ఇప్పటికే మైక్రో ఫ్యామిలీల వల్ల పిల్లలు అమ్మమ్మలతో, నానమ్మలతో గడపడం లేదు. ఉన్న అమ్మమ్మలేమో బిజీ. పిల్లల గురించి చాలా నిర్లక్ష్యం సాగుతోంది. అందుకనే పిల్లల కోసం కథలు రాయడం మొదలుపెట్టాను. ఇప్పటికి 50 పుస్తకాలు రాస్తే వాటిలో 30 పిల్లల కోసమే. అందుకే పిల్లలందరూ నన్ను 'ఆచి' అని పిలుస్తున్నారు. అలా దేశానికే బామ్మనయ్యాను' అని హర్షధ్వానాల హోరు మధ్య సుధామూర్తి చెప్పారు. జైపూర్? లిటరేచర్? ఫెస్టివల్?లో తన 50వ పుస్తకం 'ది మేజిక్? ఆఫ్? లాస్ట్? ఇయర్? రింగ్స్?' వెలువడ్డ సందర్భంగా ఆమె మాట్లాడారు.

### మనవరాలి కోసం

'లండన్?లో పెరుగుతున్న నా ఇద్దరు మనవరాళ్లలో ఒక మనవరాలు అనుష్కకు అక్కడకు వెళ్లినప్పుడల్లా కథలు చెప్పేదాన్ని. ఆ అమ్మాయి లాంటి పాత్ర 'నూని' ని సృష్టించి ఆ పాత్రతో ఒక ట్రయాలజీ రాస్తున్నాను. మొదటి భాగం 'ది మేజిక్? ఆఫ్? ది లాస్ట్? టెంపుల్?'లో మన పిల్లలకు తెలియాల్సిన ఆర్కియాలజీ గురించి చెప్పాను. మన దేశంలో ఆర్కియాలజీ ద్వారా తెలుసుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. మన దేశం పురావస్తు శాస్త్రాన్ని పట్టుగొమ్మ. సైన్స్, టెక్నాలజీ చదువులో ఎలాగూ ఉంటుంది. ఆర్కియాలజీ ద్వారా గతాన్ని తెలుసుకోమని ఎవరు చెప్తారు? అందుకే ఆ భాగం రాశాను. రెండో భాగం 'ది మేజిక్? ఆఫ్? లాస్ట్? ఇయర్? రింగ్స్?' రాశాను. ఇది మన దేశ బాలలకు పార్టిషన్? గురించి తెలియాలని రాశాను' అన్నారామె.

### సునాక్? కుటుంబం కాందిశీకులే

'నా మనవరాలి వంటి పిల్లలకు దేశ విభజన గురించి ఎందుకు చెప్పాలనుకున్నానంటే నా అల్లుడు రిషి సునాక్? కుటుంబం కూడా కాందిశీకులే. వాళ్లు పాకిస్తాన్? నుంచి దేశ విభజన సమయంలో కట్టుబట్టలతో వలస వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాత నైరోబీలో స్థిరపడి అక్కడి నుంచి కూడా యు.కెకు కట్టుబట్టలతో వలస రావాల్సి వచ్చింది. కాలి కింద నేల లేకపోవడం అంటే ఏమిటో, నేలతో పాటు భాష, సంస్కృతిని కూడా కోల్పోవడం అంటే ఏమిటే పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. అయితే ఇది నెగెటివ్? ఇంపాక్ట్? ఇచ్చేదిలా కాకుండా గతంలో పెద్దవాళ్లు చేసిన తప్పును ఇప్పుడు మనం చేయకూడదు... విభజనలు, విడదీయడాలు ఎవరికీ మంచివి కావు అని అర్థమయ్యేలా చెప్పడానికే ఈ పుస్తకం రాశాను. మూడవ భాగం నార్త్? ఈస్ట్? రాష్ట్రాల గురించి రాస్తాను. వాటి గురించి పిల్లలకు ఎవరూ సరిగా చెప్పరు' అన్నారామె.

### జీవితం సులభం చేయకండి


ఇవాళ తల్లిదండ్రులు పిల్లలకు అడిగింది సమస్తం అందచేస్తున్నారు. దాంతో వారికి జీవితం ఇంత సులభమనే భావన కలిగిస్తున్నారు. జీవితం ఎంత మాత్రం సులభం కాదు. దానికి దానివైన ఎగుళ్లు, దిగుళ్లు, ఆనందాలు, బాధలు ఉంటాయి. పిల్లల్ని వాటికి ప్రిపేర్? చేయాలి. నా కొడుకు చిన్నప్పుడు కింద పడితే లేపి 'నడిచిన వాడే పడతాడు. కాళ్లు ఉన్నది నడవడానికి. పడితే లేచి ముందుకు సాగడానికి' అని చెప్పేదాన్ని. పిల్లలకు సమస్యలే రాకుండా చూడాలనుకోవడం సరి కాదు' అన్నారామె. రచయితలు కావాలనుకున్న పిల్లలందరూ బాగా పుస్తకాలు చదవాలని, మంచి రచయితలందరూ మంచి పాఠకులని సూచించారామె.

# ట్రంప్ ప్రమాదకర పోకడ



వారానికో, పదిరోజులకో తన విధ్వంసక ప్రకటనలతో ప్రపంచాన్ని హడలెత్తించటం అలవాటు చేసుకున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్? ట్రంప్?... ఇప్పుడు దాన్ని నిత్యకృత్యంగా మార్చుకున్నట్టు కనబడుతోంది. డెన్మార్క్?లో భాగమైన కీలకదీవి గ్రీన్?ల్యాండ్? దురాక్రమణకు సమాయత్తమవుతూ, అందుకు అభ్యంతరం చెప్పిన యూరోపియన్? యూనియన్?(ఈయూ) దేశాలపై వచ్చే నెల 1 నుంచి పదిశాతం సుంకాలు విధిస్తానని బెదిరించి కయ్యానికి కాలుదువ్వారు. మరోపక్క గాజా పునర్నిర్మాణం కోసమంటూ తన ఆధ్వర్యంలో 'శాంతిమండలి'ని ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు. ఆ మండలిలో 'ఖరీదైన' సభ్యత్వాన్ని ఇస్తానని భారత్?తో సహా 60 ప్రపంచ దేశాలకు వర్తమానం పంపారు. ఎనిమిది దశాబ్దాల క్రితం హిట్లర్? రూపంలో తలెత్తి ప్రపంచాన్ని చాప చుట్టేయాలని చూసిన నియంతను వదుల్చుకోవటానికి ఎంత మారణహోమం చవి చూడాల్సి వచ్చిందో, ఎన్ని కోట్లమంది బలిదానాలు చేయాల్సి వచ్చిందో తెలిసి కూడా ఏడాదిగా బుజ్జగింపు ధోరణితో పొద్దుపుచ్చిన దేశాలకూ, ఐక్యరాజ్యసమితికీ తాజా పరిణామాలు ఒక పెద్ద షాక్?. తాను ఆశించినట్టు నోబెల్? శాంతి బహుమతి దక్కలేదు గనుక ఇక శాంతి గురించి ఆలోచించాల్సిన అవసరం ట్రంప్?కు లేదట. అమెరికాకు ఏది ప్రయోజనకరమో అదే చేస్తారట! గాజాపై ఏర్పాటు చేయదల్చుకున్న శాంతి బోర్డుకు తలాతోకా లేదు. అది గాజాకే పరిమితమై ఉండదట. భవిష్యత్తులో వేరే దేశాల వివాదాల్లో తలదూరుస్తుందట! బోర్డుకు ట్రంప్? జీవితకాల అధ్యక్షుడు. అందులో 'రా రమ్మ'ని పిలిచిన దేశానికి మూడేళ్లపాటు సభ్యత్వం ఇస్తారు. శాశ్వత సభ్యత్వానికైతే వందకోట్ల డాలర్లు చెల్లించాలి. గాజాలో అంతంతమాత్రంగా అందుతున్న సాయాన్ని కూడా ఆపటానికీ, అక్కడ ఉంటున్నవారి కడుపుమాడ్చి వెళ్లగొట్టడానికీ, నరమేధం ఆనవాళ్లు చెరిపేయటానికీ తోడ్పడటమే ఈ బోర్డు ఏర్పాటు ఆంతర్యం. నిజానికి ఈ బోర్డు ఆలోచన భద్రతామండలిది. 2027 చివరి వరకూ ఈ బోర్డు గాజా ఘర్షణలపై దృష్టి సారిస్తుందని భద్రతామండలి మొన్న నవంబర్?లో ప్రకటించింది. గాజాలో రెండేళ్లపాటు మారణహోమం సాగించిన ఇజ్రాయెల్?నూ, దానికి ప్రత్యక్షంగా సహకరించిన అమెరికానూ పల్లెత్తు మాట అనని మండలి... దొంగ చేతికి తాళం చెవులు అప్పగించినట్టు గాజాను ఉద్ధరించటానికి పూనుకోవాలని అగ్ర రాజ్యాలను కోరుతూ తీర్మానించింది. ఇంతకూ ట్రంప్? బోర్డూ, ఐక్యరాజ్యసమితి బోర్డూ వేర్వేరా... ఒకటేనా అనేది ఎవరికీ తెలియదు. దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేకపోవటం వల్ల కావొచ్చు... సమితి కూడా అస్పష్టంగా మాట్లాడుతోంది. 'సభ్యదేశాలు ఎవరికి నచ్చిన గ్రూప్?లో వారు చేరొచ్చ'ని సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్? చేతులు దులుపుకొన్నారు. అమెరికా అధ్యక్ష పదవే ఇంకో మూడేళ్ల ముచ్చట కాగా,శాంతి బోర్డుకు యావజ్జీవ అధ్యక్షుడెలా కాగలరో అనూహ్యం. ఒక దేశంగా ఇందులో అమెరికా ప్రమేయం కూడా ఉండదా? ఇది ట్రంప్? ప్రైవేట్? లిమిటెడ్? కంపెనీయా? ఏమైనా కావొచ్చు. అమెరికా సుంకాలతో బెదిరించినా... ఏ సార్వభౌమాధికార దేశమైనా ఇందులో భాగస్వామ్యానికి అంగీకరించగలదా? బలహీనంగా కనబడే దేశాలను కించపరచటం, పాదాక్రాంతం చేసుకునేందుకు ప్రయత్నించడం ట్రంప్? నైజం. అమెరికా స్వప్రయోజనాల కోసం నాటో తీసుకొస్తే, భద్రతకు పూచీపడుతుందని నమ్మి అందులో చేరిన ఈ దేశాలు ఇప్పుడు అమెరికాయే దండ యాత్రకు పూనుకోవటాన్ని జీర్ణించుకోలేకపోతున్నాయి. డెన్మార్క్?లో స్వయంప్రతిపత్తి గల గ్రీన్?ల్యాండ్? పేరుకు ప్రపంచంలోనే పెద్ద దీవి. జనాభా 60,000 మించదు. వివాదం ఎందుకని అప్పగిస్తే అమెరికా హిరణ్యాక్షుడు శాంతిస్తాడన్న నమ్మకం లేదు. అలాంటి హిరణ్యాక్షులు ఇంకా ఇద్దరున్నారు. చైనా తైవాన్?నూ, రష్యా ఉక్రెయిన్?నూ కబళించే యత్నం చేస్తాయి. ఇలా కండబలంతో ఎవరికి వారు చెలరేగితే ఈ ప్రపంచం మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. కనుక ఇన్నాళ్ల బుజ్జగింపులకూ స్వస్తిచెప్పి యూరప్? దేశాలు ఇకనైనా దృఢంగా నిలబడాలి. 75 ఏళ్ల చరిత్రలో ఎందుకూ కొరగాని 'నాటో' ఉన్నా ఊడినా ఒకటేనన్న తెలివి తెచ్చుకుని, ప్రతీకార సుంకాలతో జవాబీయాలి. గాజా శాంతిబోర్డు పైనా ఛీత్కారాలు వెల్లువెత్తాలి. అప్పుడు మాత్రమే ట్రంప్? దారికొస్తారు.

# కరుణ ముఖ్యం





ఒక రైతు పెంచుకుంటున్న కుక్క ఆ రోజు కనపడలేదు. ఇంటికి రాలేదు. రైతు వెతకబోయే వేళకు చీకటి పడిపోయింది. రైతు విలవిలలాడిపోయాడు. రైతుకూ కుక్కకూ ఉన్న అనుబంధం గ్రామస్థులకు తెలుసు. రాత్రంతా జాగారం చేస్తున్న రైతు బాధ గమనించి తెల్లవారుతూనే రైతుకు సాయంగా కుక్కను వెతక బయలుదేరారు. వెళ్లగా వెళ్లగా వంతెన కింద మట్టిలో కుక్క పడుకుని కనిపించింది. వంతెన మీద నుంచి గ్రామస్థులు ఎంత పిలిచినా అది లేచి రాలేదు. ఏమై ఉంటుందా అని గ్రామస్థులు వంతెన దిగి కుక్క దగ్గరకు వెళితే అక్కడ కుక్క కుక్కలా లేదు. వెచ్చటి రగ్గులా ఉంది. ఎవరిదో తెలియని కుక్కపిల్ల చలికి వణుకుతూంటే దాని ఒళ్లు వెచ్చబెట్టేందుకు రాత్రంతా ఇంటికి రాకుండా కరుణతో కాపాడుతూ ఉంది. గ్రామస్థులు ఆ దృశ్యాన్ని చూస్తూ నిలబడ్డారు. దీనికి ఉన్న కరుణ మనిషికి ఎందుకు లేదు దేశంలో ఈ గడ్డకట్టే చలిగాలుల్లో, నెత్తి మీద కాసింత నీడ లేక, ఉత్తబిత్తల ఆకాశం కింద, తోచిన గుడ్డ కప్పుకుని వేలాదిమంది అభాగ్యులు రాత్రుళ్లు దయనీయంగా పడు కుని ఉన్న దృశ్యాలు మీడియాలో వస్తున్న వేళ -- 'జైపూర్? లిటరేచర్? ఫెస్టివల్?'లో నోబెల్? శాంతి విజేత 'లైమా గ్బవీ' తమ ఆఫ్రికా దేశపు కథను చెప్పడం కేవలం యాదృచ్ఛికం. ఆమె చెప్పిన కథకు కొనసాగింపుగా మరో నోబెల్? శాంతి విజేత కైలాశ్? సత్యార్థి తన జీవితంలో ఎదురైన ఘటనను చెప్పుకొచ్చారు -- చాలా ఏళ్ల కిందటి మాట. ఒక తండ్రి నా తలుపు తట్టాడు. అయ్యా... నా కూతురిని రక్షించు అన్నాడు. అప్పుడు చిన్న పత్రికను నడుపుతున్నాను. ఉత్తరప్రదేశ్? నుంచి పంజాబ్?కు 30 కుటుంబాలు పనికి వెళితే వారిని కట్టు బానిసలుగా చేశారనీ, మహిళలు, చిన్న పిల్లలు ఉన్నారనీ, తన కూతురు వయసుకు రావడం చూసి అమ్మేయబోతున్నారనీ, పోలీసులు సాయానికి రాకపోవడం వల్ల పత్రికలో రాస్తే ఏదైనా ప్రయోజనం ఉంటుందని వచ్చాననీ ఆ తండ్రి నాతో ఏడుస్తూ చెప్పాడు. పత్రికలో ఆ విషయం రాయడానికి కూచుని వెంటనే పెన్సిల్? పక్కన పడేశాను. అక్కడ ఉన్నది నా కూతురో, చెల్లెలో అయితే ఇలా వ్యాసం రాస్తూ కూచుంటానా? అనుకున్నాను. ఆ తర్వాత నా తల పగిలి ఉండొచ్చు. వెన్నుపూసను విరిచినంత పని చేసి ఉండొచ్చు. నా కాలిని విరగ్గొట్టి ఉండొచ్చు. కాని ఇప్పటికి లక్షా ముప్పై వేల మంది అలాంటి పిల్లలను కాపాడాను. వారి ఆనంద బాష్పాలలో నేను దేవుణ్ణి చూశాను. కరుణే నాకు ఇంత శక్తి ఇచ్చిందని అనుకుంటున్నాను. 'మనిషి మంచివాడే. నాగరికత వల్ల చెడిపోయాడు' అన్నాడు రూసో. నాగరికత అంటే గాలి కూడా పీల్చడానికి వీల్లేనంతగా అభివృద్ధి చెందడం కాబోలు! మరి చెడి పోవడం అంటే? కరుణ అడుగంటిన వాడు అవడమే! కరుణ లేకపోతే ఏమవుతుంది? పీడన, పెత్తనం, చెడు, దుర్మార్గం, నిస్సహాయత, హింస, దౌర్జన్యం... కళ్ల ముందు కని పిస్తున్నా చలించని జడత్వం వస్తుంది. జడత్వం రాయి. కరుణ జల. తల్లిదండ్రులకు తమ పిల్లల ఐ.క్యూ (ఇంటెలిజెన్స్? కోషియెంట్?) బాగుండాలని ఉంటుంది. కాని పిల్లల్లో చూడాల్సింది, పాదుకొనేలా చేయాల్సింది సి.క్యూ. అంటే 'కంప్యాషన్? కోషియెంట్?'. ఇది ఎంత ఎక్కువ ఉంటే అంత సంతోషపడాలి. చీకట్లో నల్లపూస దొరకగలదేమోగానీ నేటి మనిషిలో కరుణ దొరకడం దుర్లభం అవుతోంది. అందుకే మనిషికి ఇంకో మనిషి, వర్గం, ప్రాంతం, కులం, మతం... అన్నింటి పట్లా విరోధభావం, శత్రుత్వం. తుదకు పశుజాలం పట్ల కూడా మనిషి కరుణ చూపడం లేదు. మనిషికి కరుణ ఉంటే నదులు, పర్వతాలు, అడవులు ఇలా ఉండేవా? అన్నారు కైలాశ్? సత్యార్థి. అందుకే మనిషిలో 'సి.క్యూ' కొలవగలిగే యాప్?ను కనిపెట్టాలి. అది ఎక్కువ కలిగిన వారినే వివాహానికి, ఉద్యోగానికి, రాజకీయ పదవులకి ఎన్నుకోవాలి. స్కిల్స్? పెంచుకోవడానికి శిక్షణ ఇచ్చినట్టే కరుణ పెంచుకోవడానికి శిక్షణ ఇవ్వాలి అన్నారు సత్యార్థి. జైపూర్? లిటరేచర్? ఫెస్టివల్?లో ఆయన తాజా పుస్తకం 'కరుణ: ది పవర్? ఆఫ్? కంప్యాషన్?' ఆవిష్కరణ వేడుకలో ఇంటిని, కుటుంబాన్ని, సరిహద్దులను దాటి ప్రపంచ వ్యాప్తంగా అందరికీ చేరగల కరుణ అవసరం గురించి ఇలాంటి మాటలెన్నో సాగాయి. 'త్రుంచ బోకుము... తల్లికి బిడ్డకు వేరు చేతువే' అని విలపించిన కరుణశ్రీ నడిచిన తెలుగు నేలకు కరుణ తెలియదా ఏమి? కాకుంటే కాస్త మరుగున పడి ఉంటుంది, మరుపున అణిగి ఉంటుంది అంతే!

# గ్రీన్ ల్యాండ్ మద్దతుకు.. యూరోపియన్ యూనియన్ దేశాలపై పన్నుల్ని ఉపసంహరించుకున్న ట్రంప్




వాషింగ్టన్? : డెన్మార్క్? ఆధీనంలోని గ్రీన్ ల్యాండ్ ని అమెరికా స్వాధీనం చేసుకోవడానికి యూరోపియన్? యూనియన్? దేశాలు వ్యతిరేకించాయి. దీంతో జనవరి 17న గ్రీన్ ల్యాండ్ స్వాధీనానికి మద్దతు ఇవ్వని ఎనిమిది దేశాలు డెన్మార్క్, నార్వే, స్వీడన్?, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్?, ఫిన్లాండ్?, బ్రిటన్?ల దిగుమతులపై 10 శాతం సుంకాల్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్? ప్రకటించారు. ఈ సుంకాలు ఫిబ్రవరి ఒకటి నుంచి అమల్లోకి రానున్నాయని, బహుశా జూన్? 1 నాటికి ఈ సుంకాలు 25 శాతం మేర పెరుగుతాయని కూడా ఆయన బెదిరించారు. తాజాగా గురువారం గ్రీన్ ల్యాండ్ స్వాధీనానికి మద్దతివ్వడం వల్ల ఈ దేశాలపై ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్న పన్నుల్ని విధించడాన్ని ట్రంప్ ఉపసంహరించుకున్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్రూత్ పోస్ట్ లో ట్రంప్? పేర్కొన్నారు. కాగా, తాజాగా నాటో సెక్రటరీ జనరల్? మార్క్? రుట్టేతో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం ట్రంప్ యూరోపియన్? యూనియన్? దేశాలపై పన్నులు వేయడాన్ని ఉపసంహరించుకున్నారు. 'ఈ చర్య అమెరికాకు, నాటో మిత్ర దేశాలు రెంటికీ ప్రయోజనకరంగా ఉంది' అని ట్రంప్? ట్రూత్ సోషల్ పోస్ట్?లో అభివర్ణించారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో నేను జరిపిన చాలా ఉత్పాదక సమావేశం ఆధారంగా.. గ్రీన్ ల్యాండ్ , ఆర్కిటిక్ ప్రాంతానికి సంబంధించి భవిష్యత్? ఒప్పందం యొక్క ఫ్రేమ్? వర్క్?ని మేము రూపొందించాము. దీనివల్ల అమెరికాకు, నాటో మిత్ర దేశాలకు గొప్ప పరిష్కారం లభించింది. ఈ అవగాహన ద్వారా యూరోపియన్? యూనియన్ దేశాలపై ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రావాల్సిన సుంకాను నేను విధించను' అని ట్రంప్? పోస్టులో పేర్కొన్నారు. అలాగే గ్రీన్ ల్యాండ్ (బంగారు గోపురం) కు సంబంధించిన విషయంపై చర్చలు జరుగుతున్నాయి. చర్చలు కొనసాగుతున్న కొద్దీ మరిన్ని వివరాలు అందుబాటులోకి వస్తాయి. అవసరమైతే ఉపాధ్యక్షుడు జెడి వాన్స్?, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ప్రత్యేక రాయబారి స్టీవ్? విట్కాఫ్?లు చర్చలకు బాధ్యత వహిస్తారు. వీటికి సంబంధించిన నివేదికల్ని వారు నాకు అందిస్తారు అని ట్రంప్? ట్రూత్? సోషల్? పోస్టులో ప్రస్తావించారు.ఽ

## రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేసిన భారత్?



వాషింగ్టన్ : రష్యా నుండి చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్? 25శాతం టారిఫ్ లు విధించడంతో ..భారత్? రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేసిందని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్? బెసెంట్? పేర్కొన్నారు. బుధవారం బెసెంట్? మీడియాతో మాట్లాడారు. "ఉక్రెయిన్?తో వివాదం ప్రారంభమైన తర్వాత భారత్? రష్యా నుండి చమురును కొనుగోలు చేయడం ప్రారంభించింది. కానీ ట్రంప్? వారిపై 25శాతం సుంకం విధించారు.భారత్? రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేసింది" అని పేర్కొన్నారు. సెనెటర్? లిండ్సే గ్రాహం ప్రవేశపెట్టిన బిల్లుపై మాట్లాడుతూ.. ఈ బిల్లును సెనెటర్? గ్రాహం సెనెట్? ముందు ఉంచిన ప్రతిపాదన అని, అది ఆమోదం పొందుతుందా లేదా అనేది చూడాల్సి వుందని అన్నారు. అయినప్పటికీ అధ్యక్షుడు ట్రంప్?కు ఆ అధికారం అవసరం లేదని, ఆయన ఐఇఇపిఎ కింద చేయగలరని తాము విశ్వసిస్తున్నామని అన్నారు. కానీ సెనెట్? ఆయనకు ఆ అధికారాన్ని ఇవ్వవచ్చని అన్నారు. రష్యా చమురును కొనుగోలు చేయడం ద్వారా యూరప్? దేశాలు ఉక్రెయిన్?పై యుద్ధానికి నిధులు సమకూర్చాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ యూరప్? రష్యన్? చమురును కొనుగోలు చేస్తోందని, ఇప్పుడు లేదా నాలుగేళ్ల తర్వాతైనా.. వారిపై వారు యుద్ధానికి నిధులు సమకూర్చుకుంటున్నారని బెసెంట్? పేర్కొన్నారు.

## వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మాది



**హైదరాబాద్,** : కొమురం భీం జిల్లా జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ధి దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.


## పంజాబ్ కేసరి వార్తాపత్రిక ప్రింటింగ్‌కు అనుమతించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : పంజాబ్ కేసరి గ్రూప్ వార్తాపత్రిక ప్రింటింగ్‌కు సుప్రీంకోర్టు మంగళవారం అనుమతించింది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు నిర్ణయం కారణంగా.. కొన్ని సంచికల ప్రచురణ ప్రభావితమవుతుందన్న పంజాబ్? కేసరి గ్రూప్? చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సూర్యకాంత్? నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. "మా వార్తాపత్రిక ఒక కథనం కారణంగా నిలిచిపోకూడదు. మా ప్రెస్‌కు విద్యుత్? సరఫరా నిలిపివేయబడింది" అని వార్తాపత్రిక తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్? రోహిత్గి కేసును అత్యవసర విచారణ కోసం ప్రస్తావిస్తూ పేర్కొన్నారు. "ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా పంజాబ్? కేసరిలో ప్రచురితమైన కథనం కారణంగా, ప్రింటింగ్ ప్రెస్‌లకు విద్యుత్? సరఫరా నిలిపివేయబడింది. యజమానుల హోటళ్లు మూసివేయబడ్డాయి. వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబడ్డాయి" అని ముకుల్? రోహిత్గి కోర్టుకు తెలిపారు. పంజాబ్? మరియు హర్యానా హైకోర్టు పిటిషన్?ను విచారించి తీర్పును రిజర్వ్ చేసిందని అన్నారు. అయితే మధ్యంతర ఉపశమనం మంజూరు కాలేదని ఆయన చెప్పారు. పంజాబ్ కేసరి గ్రూప్ కాలుష్య నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలిందని ఆప్? తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. "ఇరుపక్షాల హక్కులకు భంగం వాటిల్లకుండా, కేసు యోగ్యతపై ఎటువంటి అభిప్రాయాలు వ్యక్తం చేయకుండా, పంజాబ్ కేసరి ప్రింటింగ్? ప్రెస్?లు నిరంతరాయంగా కొనసాగాలని మరియు ఇతర ఆస్తులకు సంబంధించి యథాతథ స్థితిని కొనసాగించాలి" అని ధర్మాసనం ఆదేశించింది. పంజాబ్? మరియు హర్యానా హైకోర్టు ఆగ్రూప్ పిటిషన్‌పై తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రింటింగ్? ప్రెస్?లను అనుమతించే తమ ఉత్తర్వులు వారం పాటు కొనసాగుతాయని ధర్మాసనం పేర్కొంది.

# రహదారుల రూపశిల్పి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- తుదిదశకు ఖమ్మంబి దేవరపల్లి 365 బి.జీ నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే
- తెలంగాణబి ఆంధ్ర ప్రదేశ్ మధ్య తొలి ఫోర్ లైన్ యాక్సెస్ కంట్రోల్డ్ నేషనల్ హైవే
- మే లో దేశ ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

ఖమ్మం, హైదరాబాద్, నేటి శుభోదయ : (మాధవరావు యెగినాటి," నేటి శుభోదయ " తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::జాతీయ రహదారుల ఏర్పాటులో కేంద్ర మంత్రి గడ్కరీ తో పలుమార్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంప్రదింపులు జరిపి విజయం సాధించారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో రహదారులు ఏర్పాటులో తనదైన ముద్ర వేసిన తుమ్మల మార్క్ ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయింది. రహదారులే అభివృద్ధికి ప్రగతి బాటలు వేసిన మంత్రి తుమ్మల భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రహదారులే అభివృద్ధికి బాటలు వేస్తాయని, రహదారులు సౌకర్యంతోనేగ్రామాలు అబివృద్ధి బాట పట్టి ప్రభుత్వ అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరుతాయని బలంగా నమ్మిన ప్రజా నాయకుడు తుమ్మల మాత్రమే అనడం లో ఎలాంటి అతిశయోక్తి కాదు మరి. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో తన బాల్యంలో కోయ గుడాల్లో ఎదురైన కష్టాలు అనుభవించి, తన కష్టాలు ముందు తరాలకు ఉండ కూడదని దశాబ్దాల కష్టాలకు పరిష్కారం గా రహదారులు ఏర్పాటులో తనదైన ముద్ర వేశారు మంత్రి తుమ్మల. జాతీయ రహదారుల నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి బాటలు వేశారు మంత్రి తుమ్మలను ఉమ్మడి రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేం అనే నానుడి ని నిజం చేసి చూపించారు. కేంద్ర మంత్రి గడ్కరీ తో పలుమార్లు సమావేశమై జాతీయ రహదారుల ఏర్పాటు కోసం నిత్యం ఫాలో అప్ చేస్తూ జాతీయ రహదారుల మంజూరు నిర్మాణంలో అన్ని శాఖల వారిని సమన్వయం చేసుకుంటూ నిత్యం నేషనల్ హైవే అధికారులతో మానిటర్ చేస్తూ తను కలలు కన్న జాతీయ రహదారుల నిర్మాణం తుది దశకు చేరింది. ఖమ్మంబిదేవరపల్లి నేషనల్ హైవే ప్రత్యేకతలు ఇలా చేయడం ఆయనకే చెల్లింది. తెలంగాణబి ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తొలి ఫోర్ లైన్ యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవే ఎన్ హెచ్ 365 బిజి. పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో సాగిపోయే ప్రయాణం ప్రతి ఒక్కరూ అనుభూతి చెందుతారు. సౌర విద్యుత్ దీపాలు, ప్రతి రెండు కిలో మీటర్లకు సీసీ కెమెరాలు, ఏదైనా ప్రమాదం జరిగితే ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ సాయంతో కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇచ్చేలా సాంకేతిక ఏర్పాట్లు చేస్తున్నారు. అడ్వాన్స్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్ విధానం లో రెండు వైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రతి ఐదు కిలోమీటర్లకు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ను అమర్చారు. సీసీ కెమెరాలు మానిటర్ కు కల్లూరు వద్ద కమాండ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ టూ వైజాగ్ వయా ఖమ్మం.హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్ళే వాహనాలు విజయవాడ వెళ్లకుండా ఖమ్మం దేవరపల్లి నేషనల్ హైవే మీద ప్రయాణం తో వంద కిలో మీటర్ల ప్రయాణం సుమారు మూడు గంటల సమయం ఆదా అవుతుంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా మే లో ప్రారంభోత్సవం చేయనున్నారు. ఖమ్మం దేవరపల్లి నేషనల్ హైవే ప్రధాని మోదీ చేతుల మీదుగా మే నెలలో ప్రారంభించేందుకు పనులు తుది దశకు చేరుకున్నాయి.ఖమ్మం వద్ద భారీ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మార్చి ఆఖరుకు పూర్తి అవుతుంది. ట్రయల్ రన్ తరువాత మే నెలలో ప్రధాని మోదీ ప్రారంభిస్తారని నేషనల్ హైవే అధికారులు తెలిపారు.




### - మంత్రి తుమ్మల పై హర్షం

జాతీయ రహదారుల నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను ప్రగతి బాట పట్టించిన మంత్రి తుమ్మల పై జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ రంగంలో మార్కెటింగ్ పరంగా విలువ ఆధారిత పంట ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతులు, ఉద్యాన పంటలు మార్కెటింగ్ నేషనల్ హైవే వల్ల రైతాంగానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అన్నదాతలు మంత్రి తుమ్మల నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి పల్లెకు రహదారులు వల్లే అభివృద్ధి సంక్షేమ పథకాలు విద్యా వైద్యం మార్కెటింగ్ రిటైల్ రంగంలో అనేక మార్పులకు రహదారులు కీలకమని, జాతీయ రహదారుల నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా దేశ వ్యాప్తంగా అనుసంధానమై ప్రగతి బాటలో నిలుస్తుంది. మానవ అభివృద్ధికి రహదారులు ప్రగతి బాటలు వేస్తాయని త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతున్న ఖమ్మం దేవరపల్లి నేషనల్ హైవే ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అభివృద్ధి హారంగా మారుతుందని, త్వరలో హైవే పై ప్రయాణం చేసే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.

# నేను డా. జి.వి...

**రిహాబ్ బుద్ధ, ఖమ్మం (నేటి శుభోదయ)**

ఇది కేవలం ఒక రిహాబిలిటేషన్ సెంటర్ కాదు
ఇది మనసును మార్చే స్థలం. జీవితం మళ్లీ పుట్టే స్థలం.

ఒక రోజు రాత్రి
శ్రీరక్ష హాస్పిటల్‌కి ఒక రోగిని అత్యవసర పరిస్థితిలో తీసుకొచ్చారు.
అతను ఆల్కహాలిక్ లివర్ డిసీజ్‌తో చాలా తీవ్రమైన స్థితిలో ఉన్నాడు.
శరీరం బలహీనంగాడ కళ్ళలో నిస్సహాయతడ కుటుంబ సభ్యుల ముఖాల్లో భయం.


ఆయన భార్య చేతులు పట్టుకొని అడిగింది:
"డాక్టర్ గారుడ మా పిల్లల తండ్రిని కాపాడండి. మళ్లీ తాగితే ఏమవుతుంది?"

నేను నిజం చెప్పాల్సి వచ్చింది.
"ఇంకోసారి మద్యం తాగితే ఆయన ప్రాణాలకు ప్రమాదం."

అది విన్న కుటుంబం కంగారుపడింది.
"డాక్టర్ గారు, శరీరం బాగుపడినాడ అలవాటు మళ్లీ వస్తే?"

అది కేవలం లివర్ సమస్య కాదుడ
అది ఆలోచనల సమస్య.
అది మనసు బలహీనత.

శ్రీరక్ష హాస్పిటల్‌లో మేము వైద్యపరంగా ఆయనను స్థిరపరిచాం.
ప్రాణాలు నిలిపాం.
కానీ జీవితం మార్చేది ఇంకో దశ.




అందుకే ఆయనను రిహాబ్ బుద్ధ కి పంపాం.

రిహాబ్ బుద్ధలో
మేము మందులు మాత్రమే ఇవ్వం.
మేము మనసును నయం చేస్తాం.
ధ్యానం ఉంది.
యోగ ఉంది.
కౌన్సిలింగ్ ఉంది.
సహనంతో మాట్లాడే సిబ్బంది ఉన్నారు.
ప్రీతి ఉంది. ఆత్మీయత ఉంది.

మెల్లగాడ
అతని కళ్ళలో వెలుగు తిరిగి వచ్చింది.
శరీరం బలపడింది.
కానీ ముఖ్యంగా
అతని మనసు మారింది.
ఒక రోజు ఉదయం ధ్యానం తర్వాత ఆయన నన్ను చూసి అన్నాడు:

"డాక్టర్ గారు
ఇక్కడ ఏదో దైవికమైన శక్తి ఉంది.
ఇది కేవలం రిహాబ్ కాదు.
ఇక్కడికి వచ్చినప్పుడు నేను రోగినిడ
ఇప్పుడు నేను కొత్త మనిషిని.

ఇక నేను ఎప్పటికీ తాగను.
నా పిల్లల కోసండ నా కుటుంబం కోసండ నా జీవితం కోసం.
నేను రిహాబ్ బుద్ధని ప్రేమిస్తున్నాను."

ఆ మాటలు విన్నప్పుడుడ
డాక్టర్‌గా కాదుడ
ఒక మనిషిగా నా కళ్ళలో నీళ్లు వచ్చాయి.

రిహాబ్ బుద్ధ ఒక భవనం కాదు.
ఇది ఒక భావన.
ఇది ఒక మార్పు.
ఇది ఒక పునర్జన్మ.

ఇక్కడ శరీరం మాత్రమే కాదుడ
మనసు కూడా స్వస్థత పొందుతుంది.

అలవాటు మిమ్మల్ని బానిస చేస్తుందిడ
కానీ సరికొత్త ఆలోచన మిమ్మల్ని విముక్తి చేస్తుంది.

రిహాబ్ బుద్ధ
జీవితాన్ని మార్చే దైవిక ప్రయాణం.
"తాగుడు మానితేనే జీవితం నిలుస్తుంది
మనసు మారితేనే కుటుంబం నిలుస్తుంది."

# ఇరకాటంలో ఐరోపా



ప్రపంచ పరిణామాలు సామాన్యుల ఊహకు అందకుండా మారుతున్నాయి. అనేక దేశాలు, దేశాధినేతల బండారాలు బయటపెడుతున్నాయి. ఏ రెండు పక్షాలనూ సంతుష్టీకరించాలంటే జరిగేది కాదు. వెనెజులా మన మిత్రదేశమే, చౌకగా చమురు తెచ్చుకున్నాం, డోనాల్డ్? ట్రంప్? బెదిరించగానే మానేశాం, ఆ దేశాధ్యక్షుడు మదురో, సతీమణి కిడ్నాప్? తప్పని చెప్పలేకపోయాం. ఇరాన్? కూడా మనకు మిత్రదేశమే. అమెరికా బెదిరించగానే అక్కడి నుంచీ కొనుగోలు నిలిపివేశాం. ఆ దేశం మీద దాడులు చేస్తాం, పాలకులను మార్చివేస్తామని అమెరికా బెదిరిస్తుంటే తగదని అనలేకపోయాం. ఇరాన్?లో చిక్కుకున్న వారిని సురక్షితంగా రమ్మని సుభాషితం మాత్రమే చెప్పాం తప్ప రష్యా-ఉక్రెయిన్? యుద్ధ సమయంలో మాదిరిగా విమానాలు పంపి మన దేశీయులను వెనక్కి తీసుకురాలేదు. కొన్ని సమయాల్లో కొందరు ఎలా ప్రవర్తిస్తారో గుర్తు చేసేందుకే ఇవి. ఈ సందర్భంగా అమెరికా బెదిరింపులపై ఐరోపా స్పందన గురించి విశ్లేషించుకుందాం. ప్రస్తుతం ఐరోపా ఇరకాటంలో పడింది. మదురో కిడ్నాప్?, వెనెజులా చమురు సంపదలన్నింటినీ స్వంతం చేసుకుంటామన్నపుడు దానికి పట్టలేదు. ఇప్పుడు డెన్మార్క్?లోని గ్రీన్?లాండ్?ను స్వాధీనం చేసుకుంటామనగానే ఐరోపా సమాఖ్యకు గొంతులో పచ్చివెలక్కాయపడినట్లయింది. 'ఆర్కిటిక్? ప్రాంతానికి బాసట' పేరుతో పరిమిత విన్యాసాలు జరిపేందుకు గ్రీన్?లాండ్?కు మద్దతుగా పన్నెండు దేశాలు మిలిటరీని పంపేందుకు నిర్ణయించాయి. కొన్ని దేశాల నుంచి చేరుకున్నారు కూడా. దీంతో ఆగ్రహించిన ట్రంప్? ధిక్కారమును సైతునా అంటూ ఐరోపా దేశాల వస్తువుల మీద ఫిబ్రవరి ఒకటి నుంచి అదనపు సుంకాలు విధిస్తానని ప్రకటించాడు. అయితే దీనికి ప్రతిగా తాము కూడా అమెరికా వస్తువులపై 108 బిలియన్? డాలర్ల మేర ప్రతి సుంకాలు విధించేందుకు ఆలోచిస్తున్నట్లు ఐరోపా సమాఖ్య ప్రకటించింది. గ్రీన్?లాండ్? మా ఒక్కరి భద్రత కోసమే కాదు, ఐరోపా రక్షణకూ అవసరమే అని, తాము స్వాధీనం చేసుకోకపోతే రష్యా, చైనా ఆక్రమిస్తే మీకు అంగీకారమేనా అంటూ ట్రంప్? యంత్రాంగం ఎదురుదాడికి దిగింది. గత ఎనిమిది దశాబ్దాలుగా ఐరోపా రక్షణ బాధ్యత పేరుతో నాటో ఖర్చులో అధిక భాగం అమెరికా భరించింది. ఆ మేరకు పొదుపు మొత్తాలను పారిశ్రామిక, వాణిజ్య, సేవా రంగాలకు మళ్లించిన ఐరోపా అనేక విధాలుగా రెండు ప్రపంచ యుద్ధ నష్టాల నుంచి కోలుకున్నది. ఐరోపా నుంచి అమెరికా దిగుమతులు ఎక్కువగా చేసుకుంటున్నది. 2015-19తో పోలిస్తే 2020-24 నాటికి అమెరికా నుంచి ఐరోపా దేశాలు దిగుమతి చేసుకున్న ఆయుధాలు 28 నుంచి 52శాతానికి పెరిగాయి. అందువలన మాతో తెగేదాకా లాగితే ఆయుధ దిగుమతులు తగ్గిస్తామని ఐరోపా సంకేతాలు పంపుతున్నది. అంతే కాదు చైనాతో లావాదేవీలు పెంచుకోవాల్సి వస్తుందని కూడా చెబుతున్నది. అందుకే దాగుడుమూతలాడుతున్నాయి. చైనా ప్రమాదాన్ని చూపి భారత్?ను తన బుట్టలో వేసుకొనేందుకు ప్రయత్నిస్తున్న అమెరికా, అదే ఎత్తుగడతో రష్యాను చూపి ఐరోపాను తన అదుపులో ఉంచుకోవాలని చూస్తున్నది. అందుకే అప్పుడప్పుడు మిత్రవైరుధ్యాలు తలెత్తినప్పటికీ వాటిని శత్రువుల స్థాయికి తీసుకువెళ్లకుండా రాజీపడుతున్నాయి. ఇది ఎల్లకాలమూ సాధ్యమౌతుందా ? బలహీనమైన అంశాల పట్ల కఠినంగా, బలమైన వాటి పట్ల జాగ్రత్తగా వ్యవహరిస్తున్నది ఐరోపా. దాన్లో భాగమే అమెరికా వస్తువులపై పన్ను వేస్తామని హెచ్చరించటంగా చెప్పవచ్చు. అట్లాంటిక్? దేశాల మధ్య ఇదొక తీవ్రమైన సంక్షోభానికి గుర్తు అని తాజా పరిణామాల గురించి ఫైనాన్సియల్? టైమ్స్? పత్రిక వ్యాఖ్యానించింది. అంత తేలికగా అమెరికా వత్తిడికి ఐరోపా లొంగే అవకాశాలు లేవని కొందరు చెబుతున్నారు. ట్రంప్?ను సంతుష్టీకరించేందుకు ఇప్పటి వరకు ఐరోపా చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనట్లుగా చెబుతున్నారు. గ్రీన్?లాండ్? కావాల్సిందేనని ఆదివారం అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్? బెసెంట్? మరోసారి చెప్పాడు. ఆ ప్రాంతం అమెరికాలో అంతర్భాగం గాకపోతే రక్షణ అసాధ్యమన్నాడు. తమ చర్య అందరికీ మంచిదని, యూరోపియన్స్? దీన్ని అర్థం చేసుకుంటారని భావిస్తున్నా అని మాత్రమే బెసెంట్? చెప్పాడు. ట్రంప్? ఈ విషయంలో వెనక్కి తగ్గకపోతే అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందానికి ఐరోపా పార్లమెంటు ఆమోద ముద్రవేసే అవకాశం లేదని వార్తలు వచ్చాయి. ఒకవైపు అమెరికాను అడ్డుకోవాలంటున్న ఐరోపా దేశాల మధ్య పూర్తి ఏకాభిప్రాయం లేదు. గ్రీన్?లాండ్? ప్రాంతంలో మిలిటరీ విన్యాసాలకు దూరంగా ఉండాలని జర్మనీ నిర్ణయించింది. జర్మనీ మిలిటరీ బృందం రెండోరోజే వెనక్కి వెళ్లింది. ఈ విన్యాసంలో పాల్గొన్న దేశాల మీద ప్రత్యేకించి పన్నులు విధించాలని ట్రంప్? నిర్ణయించినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఫిబ్రవరి ఒకటి నుంచి అన్నమాట ప్రకారం పన్నులు వేస్తారా లేక బేరసారాల కోసం వాయిదా వేస్తారా అన్నది చూడాల్సి ఉంది. ఐరోపా ప్రతిపన్ను హెచ్చరిక కూడా ఎత్తుగడలో భాగమే అంటున్నారు. అమెరికాతో తెగతెంపులు చేసుకుంటే ఎనిమిది దశాబ్దాలుగా అనుసరించిన విధానాలన్నింటినీ మార్చుకోవాల్సి ఉంటుంది. అది ఒక్క గ్రీన్?లాండ్?తోనే సమసిపోదు. మొత్తం నాటో కూటమి ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది. ప్రపంచ బలాబలాల్లో వచ్చే మార్పులు తమకు లాభదాయకమా లేక అమెరికాతో ఉంటేనే మంచిదా అన్న మధింపు జరిగిన తరువాత నిర్ణయాత్మక పరిణామాలు జరుగుతాయి తప్ప ఇప్పటికిప్పుడు జరిగే అవకాశాలు పరిమితం. అసలు గ్రీన్?లాండ్?తో నిమిత్తం లేకుండానే ఎప్పటి నుంచో ఐరోపా మీద వత్తిడి తెచ్చేందుకు అమెరికా ఒక వ్యూహం అనుసరిస్తున్నదని చెబుతున్నారు. ఐరోపాను ఒక వలస ప్రాంతంగా చూస్తూ తన నిబంధనలను అక్కడ రుద్దాలని చూస్తోందని, అందుకుగాను ఎంతకైనా తెగిస్తోందని ఐరోపా వర్గాలు భావిస్తున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఇంతగా గతంలో ఎన్నడూ ఐరోపా పట్ల అమెరికా వ్యతిరేకత వెల్లడి కాలేదేని ఐరోపా విశ్లేషకులు చెబుతున్నారు. . నాటో అనుకూల ఐరోపా దేశాల్లో అమెరికా పట్ల పునరాలోచనకు నాంది పడింది. డెన్మార్క్? మిలిటరీ గూఢచార సేవల విభాగం గత డిసెంబరులో తొలిసారి అమెరికా తమ జాతీయ భద్రతకు పెద్ద ముప్పుగా పరిణమించిందని ఒక నివేదికలో పేర్కొన్నది. తన మిత్రదేశాలను కూడా వదలకుండా అధిక పన్నులతో సహా ఆర్థిక బలాన్ని వినియోగిస్తున్నదని, చివరికి మిలిటరీ ఫోర్సు వినియోగంలో కూడా వదలటం లేదని దానిలో ప్రస్తావించారు. ఈ పూర్వరంగంలోనే డెన్మార్క్? ప్రధాని ఫ్రెడరిక్సన్? తోటి నాటో సభ్యదేశంపై అమెరికా దాడికి దిగుతానని చెప్పటాన్ని గర్హించారు. భద్రత గురించి అమెరికా మీద అతిగా ఆధారపడటం మంచిది కాదని కొందరు నిపుణులు హెచ్చరించటం పెరుగుతోంది. అణ్వాయుధాలు తమ దగ్గర మాత్రమే సురక్షితంగా ఉంటాయని అమెరికన్లు భావిస్తున్నారు. బ్రిటన్?, ఫ్రాన్సు దగ్గర ఉన్నవి అవాంఛనీయ శక్తుల చేతుల్లో పడకుండా చూసేందుకు గాను మొత్తం ఖండ సాంప్రదాయ రక్షణ సామర్ధ్యాలను 2027 నాటికి తమ అదుపులోకి తెచ్చుకోవాలని వాషింగ్టన్? కోరుకుంటున్నదని రాయిటర్స్? వార్తలో పేర్కొన్న అంశాలు ఐరోపాలో ఆందోళనకు గురిచేశాయి. మొత్తం మీద ఐరోపాలో అమెరికాతో సంబంధాల గురించి ఒక మధనం ప్రారంభమైంది, అది ఏ పరిణామాలు, పర్యవసానాలకు దారితీస్తుందో, ఏ రూపంలో ఉంటుందో చూడాల్సి ఉంది !

